ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 21, అక్టోబర్ 2022 16 పేజీలు





నేటి నుంచి పోలీస్ అమరవీరుల దినోత్సవాలు

2 లో..

## పోలీస్ అమర వీరులకు..

# సెల్యూట్

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: పోలీసులు చేస్తున్న త్యాగాలు, విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు గుర్తుగా ప్రతీ ఏడాది అక్టోబర్ 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పది రోజుల పాటు పోలీస్ అమర వీరుల దినోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా నేటి నుంచి జిల్లాలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరుల త్యాగాలను స్మరిస్తూ పోలీస్ అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





## కంటి చూపు మెరుగుకు..

# సీతాఫలం

- వ్యాధుల నుంచి రక్షణకు దోహదం
- అధిక రక్తపోటును నివారిస్తుంది
- భగ్గుమంటున్న శీతాఫలం ధరలు
- డజను రూ.500

2 లో..

రఘునాథపాలెం, ప్రభాతవార్త:

ఆరోగ్యానికి శ్రీరామరక్ష సీతాఫలం. ఈ పండులో శరీరానికి మేలు చేసే పోషకాలు దాగుంటాయని పూర్వీకులు, పెద్దలు చెబుతుండేవారు. శీతాకాలంలో లభించే ఈ రుచికరమైన పండును చాలా మంది ఇష్టంగా తింటారు. గతంలో ఇండ్లలో పండే సీతాఫలం పంట రానురానూ అంతరించిపోయాయి. సాధారణంగా ఇండ్ల పరిసరాల నుంచి కొండ ప్రాంతాల్లో,



## నేషనల్ హైవే పేరుతో..

# మట్టి దందా

- హైవేకు తోలాల్సిన మట్టి వెంచర్లకు తరలింపు
- మట్టిలో కలిసిపోతున్న ప్రభుత్వ నిబంధనలు
- రూ.లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి
- మామూళ్ల మత్తులో మైనింగ్ అధికారులు

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:

ఖమ్మం రూరల్ మండలంలో మట్టి దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. పర్మిషన్ తీసుకునేది ఒక చోట, మట్టిని తరలించేది మరోచోట. పొన్నెకల్లు-సూర్యాపేట నేషనల్ హైవేకు మట్టిని తోలేందుకు మైనింగ్ రూట్ పర్మిట్ తీసుకుని ఏదులాపురం, గుర్రాలపాడు, పెద్దతండాలో వెంచర్లకు తరలిస్తున్నారు 2లో...





2లో...

## స్వచ్ఛత దైవత్వంతో సమానం : కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త: స్వచ్ఛత దైవత్వంతో సమానమని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో మన జిల్లా జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఈసీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మన పనితనం ఆధారంగానే జాతీ య స్థాయిలోఅవార్డు వచ్చినట్లు చెప్పారు. గ్రామస్థాయి నుంచి



## పోలీస్ అమరులకు సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి..)

నిజానికి ఖాకీల వృత్తి కత్తిమీద సాములాంటిది. పోలీసుల కళ్లలో కోపమే అందరికీ కనిపిస్తుంది. కానీ వాటి వెనుక ఉన్న కన్నీటి గాధలు ఎవరికీ కనిపించవు. చిరు ప్రాయంలో విద్యార్థిగా సమాజంలో సామాన్యుడిగా ఉన్న వారు ఖాకీ యూనిఫాం ఒంటి మీదకు చేరగానే సమాజం నుంచి అనేక సమస్యలు, సవాళ్లు స్వాగతం పలుకుతాయి. శాంతిభద్రతల పరిరక్షణలో కాలంతో పోటీ పడుతూ రాత్రి, పగలు, ఎండా, వానా అనే తేడా లేకుండా, వాటిని లెక్కచేయకుండా అహర్నిశలు ప్రజలకు పహారా కాస్తూ సమాజానికి రక్షణ కంచెగా నిలుస్తున్నారు. రక్షకభటుల డ్యూటీ అయిపోయిందా... ఇంటికి వెళ్లామా... హాయిగా కుటుంబంతో గడిపేస్తున్నామా అనుకునే విధంగా మిగిలిన ఉద్యోగుల మాదిరిగా ఎనిమిది గంటల పని జీవితం కాదు. ఎప్పుడు, ఎక్కడ, ఏ సంఘటన జరిగినా క్షణాల్లో అక్కడ వాలిపోవాల్సి ఉంటుంది. ఇక ప్రత్యేక పరిస్థితుల్లో వారాలు నెలలు కూడా కుటుంబాన్ని విడిచి విధినిర్వహణలో నిమగ్నమవ్వాల్సి న పరిస్థితి.

**- అమరుల త్యాగాలు వృధా కావు : జిల్లా ఎస్పీ వినీత్**

విధినిర్వహణలో అసువులు బాసిన అమరుల త్యాగాలు వృధాకావు. ప్రజల కోసం చేసిన త్యాగాలు ఎప్పటికప్పుడు స్మరించుకుంటాం. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులు, అమరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. వారి ప్రాణ త్యాగం వల్లనే ఈ రోజు ప్రజలు ప్రశాంత జీవితం గడుపుతున్నారు. వృత్తిరీత్యా పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాములాంటిది. శాంతిభద్రతల పరిరక్షణలో అనేక సవాళ్లు ఎదురవుతాయి. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి. ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తున్న వారి త్యాగాలను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలి. దేశం కోసం, రాష్ట్రం కోసం, సమాజం కోసం పనిచేస్తున్న పోలీసులకు మద్దతుగా నిలబడండి..

## కంటి చూపు మెరుగుకు 'సీతా'ఫలం

(మొదటి పేజీ తరువాయి..)

అడవి మార్గాల్లో ప్రస్తుతం శీతాఫలం లభిస్తుంది. ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఈ పంట సులువుగా దొరుకుతుంది. మామిడి పండ్లు, ఆపిల్ పండ్ల మాదిరి ప్రతి ఒక్కరూ శీతాఫలాలను కూడా తింటారు. ఈ పండు అవసరమైన పరిమాణంలో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా ఈ పండు వల్ల కంటి చూపును మెరుగు పరుస్తుంది. దీనిలోని పోషకాలు, వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లు శరీరంపై పనిచేయడమే కాకుండా వీటి వల్ల శరీరంలోని కొన్ని భాగాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కెరోటినాయిడ్ యాంటీ ఆక్సిడెంట్ లుటిన్ మాదిరి ఈ పండు వల్ల కండ్లతో చూసే సామర్థ్యాన్ని మరింతగా పెంచుతుంది. శరీరం లోపల ఫ్రీరాడికల్స్ పరిమాణం ఎక్కువగా పెరిగిన సందర్భంలో అవి ఒక్కొసారి దృష్టిని కూడా దెబ్బతీస్తాయి. దీంతో పాటు వయసు పెరగడం,లేదా స్క్రీన్‌పై ఎక్కువ సమయం గడపడం వల్ల దృష్టి కూడా దెబ్బతింటుంది. ఈ పరిస్థితులలో నివారించడానికి లుటిన్ స్థాయిని బట్టి అవసరానికి తగ్గ మోతాదులో ఉపయోగపడుతుంది. అనేక వ్యాధుల నుంచి రక్షించడంతో పాటు శీతాఫలంలో యాంటీ ఆక్సిడెంట్లు చాలా మంచి మొత్తంలో లభిస్తాయి. ఇందులో ఫ్లేవనాయిడ్లు, కెరోటినాయిడ్లు, క్లోరోజెనిక్,యాసిడ్, విటమిన్ సి లభించడంతో పాటు చర్మాన్ని కూడా రక్షిస్తుంది. గుండెను, కండ్లను ఆరోగ్యంగా ఉంచుతూ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. శీతాఫలంని మితంగా తినడం వల్ల అధిక రక్తపోటు నుంచి జీర్ణ క్రియ వరకు ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చును. ఈ పండును క్రమంగా కాకుండా అధికంగా తీసుకుంటే ఒక్కొసారి మెదడు, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అధిక పరిమాణంలో వినియోగించినప్పుడు మాత్రమే ఇలాంటి వ్యాధులు సంక్రమిస్తాయి. అక్టోబర్ నెల రాగానే చాలా మందిలో నోరూరించే శీతాఫలం గుర్తుకువస్తుంది. ఈ కాలంలో ప్రారంభమయ్యే అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతుంటాయి. ముఖ్యంగా కరోనా ఇన్‌ఫెక్షన్ తరువాత పెద్ద సంఖ్యలో ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యలు చవిచూశారు. దీని భారిన పడినవారికి వారానికి రెండు, మూడు సార్లు శీతాఫలం తినాలని నిపుణులు అంటున్నారు.ఒక అధ్యాయనం ప్రకారం ఒక కప్పు శీతాఫలం తినటం వల్ల ఒక వ్యక్తిలో 24 శాతం 160గ్రాముల విటమిన్ బి6 లభిస్తుంది.ఇది మానసిక స్థితిని కూడా అదుపులో ఉంచడంతో పాటు శీతాఫలం వాడే వినియోగాన్ని పోటాషియం పుష్కలంగా ఉంటుందని కూడా నిపుణులు పేర్కొంటున్నారు. రోజువారీ శీతాఫలం అవసరాల్లో 10 శాతం పోటాషియం, 6 శాతం మెగ్నిషియాన్ని అందిస్తుంది. పరిశోధలన ప్రకారం ఒక వ్యక్తికి ప్రతిరోజు 4,700 మి.గ్రాముల పోటాషియం అవసరం పడుతుంది. కాని పోటాషియం అవసరాలను తీర్చడానికి శీతాఫలం తినడమే మంచిదంటున్నారు. అంగట్లో సరుకులాగా దొరుకుతుందనుకున్న ప్రస్తుత సీజన్‌లో డజను ఒక్కంటికి రూ.500 ధర పలుకుతుంది. ఈ పండును సామాన్య ప్రజలు కొనుగోలు చేయటానికి పెరిగిన ధరల వలన ఇబ్బంది పడుతున్నారు. శీతాఫలాన్ని రోజుకు ఒకటి బదులు వారినికి రెండు నుంచి మూడు పండ్లు తింటే మంచి ఫలితం ఉంటుంది. శీతాఫలాన్ని తినే వినియోగంలోకి పరిశీలిస్తే పైభాగాన్ని తొలగించి, గింజలను తీసివేసిన తరువాత మాత్రమే భుజించాల్సి ఉంది. ఈ క్రమంలో విత్తనాలను, తొక్కను పూర్తిగా నివారించి తినకపోతే ఆరోగ్యానికి హానికరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## నేషనల్ హైవే పేరుతో మట్టి దందా

(మొదటి పేజీ తరువాయి..)





డిఆర్ఎన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మట్టి తోలేందుకు మండలంలోని పెద్దతండాకు చెందిన ఓ మట్టి వ్యాపారం ఒప్పందం కుదుర్చుకున్నాడు. మండలంలోని తనగంపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.43/బిలో తనకున్న 4.53 హెక్టార్ల గుట్టలో మట్టి తోలకాలు జరుపుకునేందుకు మైనింగ్, రెవెన్యూ నుంచి పర్మిషన్ తీసుకున్నాడు. తన భూమి బాగు చేసుకుంటూనే డీఆర్ఎన్ కంపెనీకి మట్టి అమ్ముకునేందుకు ప్లాన్ వేశాడు. అనుకున్నదే తడవుగా అన్ని అనుమతులు తీసుకున్నాడు. కాని ట్రిప్పులు సూర్యాపేట జిల్లాలో మోతె ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు పనులకు తోలుతూనే కొన్ని వేల ట్రిప్పులు ఏదులాపురం, పెద్దతండా, గుర్రాలపాడు వెంచర్లకు అధిక ధరలకు అమ్ముకుటున్నాడు.డీఆర్ఎన్ కం పెనీని మోసం చేయడమే కాకుండా అధికారుల కళ్లుగప్పి రోజు లో వేల ట్రిప్పులు దారి మళ్లిస్తున్నాడు. మరో వైపు అధికారులు,గ్రామస్తులు, సర్పంచ్‌లు అందరిని మేనేజ్ చేసు కుంటున్నాడు. ఎలాంటి అడ్డు అదుపు లేకుండా మట్టి దందా కొనసాగుతుంది. ఒక్కో టిప్పర్ రూ.2500లకు విక్రయి స్తు న్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టిదందాపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన రక్షణ తనిఖీ బృందం



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం 53వ రక్షణ పక్షోత్స వాల్లో భాగంగా గురువారం రక్షణ తనిఖీ బృందం పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, రక్షణ తనిఖీ బృందం అధికారులు ఎస్.దామో దర్‌రావు, ఫిజిరాల్డ్, ఎస్వోఎం వెంకటరమణ, నర్సిరెడ్డి, కరీముల్లా, నటరాజ్‌ప్రసాద్, కృష్ణారావు, గురుప్రవీణ్‌కుమార్, మధుబాబు, శోభన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత దైవత్వంతో సమానం : కలెక్టర్ అనుదీప్

(మొదటి పేజీ తరువాయి..)

క్షేత్రస్థాయి నుంచి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయడం వల్ల మనకి అవార్డు లభించినట్లు చెప్పారు. దేశంలోని 766 జిల్లాల్లో మన జిల్లా పరిశుభ్రతలో ఐదవ స్థానం సాధించడం అంటే మామూలు విషయం కాదని అన్నారు. మంచిపేరు సాధించడం ఎంత కష్టమో నిలుపుకోవడం కూడా అంతే ముఖ్యమని, మరిన్ని అవార్డులు సాధన దిశగా మనందరం ఐకమత్యంగా సమిష్టి కృషి చేయుయాల్సి న అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా కృషి చేస్తే అవార్డులు సాధన కష్టమేమికాదని అన్నారు. అభివృద్ధిలో గ్రామ పంచాయతీలు పోటీతత్వంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలపై అత్యంత ఫోకస్ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రజావేదికను బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

**-మధ్యాహ్నం తర్వాత అధికారులతో సాగిన ప్రజావేదిక**

**-రెండు పంచాయతీల్లో బయటపడ్డ అక్రమాలు**

**-18 పంచాయతీల్లో ఇంకెన్ని అక్రమాల్లో....**

**-అక్షరసత్యంగా మారిన 'వార్త' కథనం...**

**ములకలపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**



'సామాజిక తనిఖీల్లో వెలుగుచూస్తున్న అక్రమాలు' అనే శీర్షికన 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనం అక్షరసత్యంగా మారింది. మండలంలో సామాజిక తనిఖీల్లో రెండు పంచాయతీల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందం ప్రజావేదికలో వెల్లడించింది. ములకలపల్లి మండలంలో 2019-2022 సంవత్సరానికి మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద జరిగిన రూ.22.40కోట్ల పనులకు సోషల్ ఆడిట్ బృందం సేకరించిన నివేదికలను మండల కేంద్రమైన ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ప్రజావేదిక జరిగింది. ఎంపీపీ మట్ల నాగమణి అధ్యక్షతన ఉదయం ప్రారంభమైన ప్రజావేదిక వద్ద సోషల్ ఆడిట్ సరిగా జరగలేదని, జరిగిన పనుల్లో అక్రమాలు భారీగా వెలుగుచూశాయని ప్రజాప్రతినిధుల సమన్వయంతో తిరిగి సోషల్ ఆడిట్ నిర్వహించాకే ప్రజావేదిక కొనసాగించాలని ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రజావేదికను బహిష్కరించి బయటకు వచ్చేశారు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు డీఆర్‌డీవో ఏపీడీ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అధికారుల సమక్షంలోనే తిరిగి ప్రజావేదిక ప్రారంభమైంది. రాత్రి వరకు రెండు పంచాయతీలకు సంబంధించిన ఆడిట్ మాత్రమే జరగ్గా ఆ పంచాయతీల్లో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నట్లు బహిర్గతమైంది. ఈ విషయాన్ని సోషల్ ఆడిట్ బృందం ప్రజావేదిక దృష్టికి తీసుకురాగా జగన్నాధపురంలో ఇంకుడుగుంతలు నిర్మించకుండానే నిర్మించినట్లు ఫోటోలు మార్ఫింగ్ చేసి డబ్బులు భారీగా కాజేశారని, మైనర్లు, మృతిచెందిన, డ్వాక్రా సభ్యుల పేర్లమీద మస్టర్లు వేసి నిధులు ఎక్కువమొత్తంలో దారి మళ్లించారని, ఒక్కో చోట రైతుల పొలాల్లో మొక్కలు నాటకుండానే నాటినట్లుగా చూపి నిధులు స్వాహాచేసినట్లు వెల్లడించింది. అంతేకాకుండా చిన్న చిన్న గుంతలు తవ్వి పెద్ద పెద్ద చెరువులు తవ్వినట్లుగా చూపించి లక్షల్లో నిధులు గోల్‌మాల్ చేసినట్లు ప్రజావేదిక సాక్షిగా అక్రమాలు బట్టబయలయ్యాయి. అంతేకాకుండా కొందరు మైనర్లు సైతం మేట్లుగా వ్యవహరించిన సంఘటనలు కూడా ప్రజావేదిక దృష్టికి వచ్చింది. ఇప్పటికే ఈ రెండు పంచాయతీల్లో లక్షల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు వెల్లడి కావడంతో మిగిలిన 18 పంచాయతీల్లో మరెన్ని అక్రమాలు వెలుగుచూస్తాయోనని ప్రజావేదికకు వచ్చిన వారు చర్చించుకుంటున్నారు. రెండు పంచాయతీల్లోనే ఇలా భారీగా అక్రమాలు బయటపడితే మిగిలిన పంచాయతీల్లో మరింత మొత్తంలో అక్రమాలు, అవకతవకలు బయటపడి నిధుల స్వాహా బయటపడే అవకాశం ఉండటంతో సంబంధిత అధికారులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ప్రజావేదిక అర్ధరాత్రి వరకూ సాగే అవకాశం ఉన్నట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు సైతం తెలిపారు. ప్రజావేదికలో సోషల్ ఆడిట్ ఏపీఎం అనూష, ఏఈవో రమణ, అంబుడ్స్‌మెన్ నాగప్రకాష్, ఏపీవో విజయలక్ష్మి, ఎస్ఆర్‌పీలు రమేష్, రాంబాబు, ఇతర సోషల్ ఆడిట్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

## -బోలోరా వాహనం సీజ్
## -వీటి విలువ రూ.61వేలు





చర్ల, ప్రభాతవార్త

చర్ల మండలంలోని మారుమూల వద్దిపేట నుండి అక్రమంగా తరలిస్తున్న టేకు కలప (చెక్కలు) ఫారెస్టు అదికారులు పట్టుకున్నారు. గురువారం బేస్ క్యాంపు నుండి బోలోరో వాహనంలో టేకు కలప పంపిస్తున్నారని ముందస్తు సమాచారంతో ఆయిల్‌బంక్ ఏరియాలో అటవీ శాఖ సిబ్బంది మఖాం వేసి అటుగా వస్తున్న వాహనాన్ని టిఎస్28టీఏ1973 అనే నెంబర్ గల బోలోరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో టేకు చెక్కలు లభ్యమయ్యాయి. ఈ టేకు చెక్కలను పోలీసు సిబ్బంది తమ సొంత అవసరాల కోసం ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు తెలిసింది. అటవీ శాఖ ఎస్‌హెచ్‌వో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ (డీఆర్‌వో) హచ్చ్యా, ఎస్‌హెచ్‌వో సంతోష్, బీట్ ఆఫీసర్ లక్ష్మణ్ ప్రసాద్, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు. పట్టుకున్న టేకు చెక్కల విలువ 169 టీఎంటీ ఉంటుందని, వీటి విలువ రూ.61,156లు అని రేంజ్ అధికారి భూపేంద్ర తెలిపారు. బోలోరో వాహనం సీజ్ చేసి డ్రైవర్ కణితి గణేష్, యజమాని చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తొలిమెట్టు రాష్ట్ర పరిశీలకుడు శ్రీణివాసచారీ ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలతో ప్రత్యేకంగా తరగతి గదిలో వారి సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలతో రాయించడం, చదివించడం చేసి వారి ప్రతిభా పాఠశాలను గుర్తించారు. ఇందిరానగర్ స్కూల్‌లో టీచింగ్ పరంగా అన్ని అంశాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేసి హెచ్ఎం మేకల జ్యోతిరాణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, సీఎంవో సైదులు, టీచర్లు ఇన్నయ్య, సరస్వతిలు పాల్గొన్నారు.

## తల్లివద్దనే బిడ్డ ఉండాలి...
### - తీర్పు చెప్పిన ఇల్లెందు న్యాయమూర్తి
### - వివరాలు వెల్లడించిన ఆళ్లపల్లి ఎస్సై రతీష్

కొత్తగూడెం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

జిల్లాలోని గుండాల మండలంలోని కాచనపల్లి ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తన కుమార్తె  తానే ఇంటికి తీసుకెళ్లానని, తన కూతురు అదృశ్యం కాలేదని తల్లి కుంజా రజిని వివరణ ఇచ్చారు. ఈ విషయం పాఠకులకు విధితమే. అయితే విషయంపై ఆళ్లపల్లి ఎస్సై రతీష్ ఆధ్వర్యంలో పూర్తి విచారణ చేపట్టారు. సదరు విద్యార్థిని తీసుకొచ్చి విచారించి ఇల్లెందు కోర్టులో హాజరుపర్చారు. ఇరు వర్గాల వాదనలు విన్న తరువాత ఇల్లెందు న్యాయమూర్తి తన తీర్పు చెప్పారు. కుంజా రజిని వద్దనే తన బిడ్డ  ఉండాలని చెప్పారు. దీంతో తల్లి ఆనంధానికి అవధుల్లేవు. అసలు ఆ సంఘటనలో ఎవరి ప్రమేయం లేదని, ఎవరూ ఏమీ చేయలేదని, తల్లి తన బిడ్డను తీసుకెళ్లవచ్చని చెప్పారు... అయితే కొన్ని విద్యార్థి సంఘాల నాయకులు ఈ విషయాన్ని మరో కోణంలో చూపిస్తూ విద్యార్థిని అదృశ్యమైందని చెప్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురి చేశాయి. అయినా అసలు వాస్తవాలు బట్టబయలు కావడంతో విద్యార్థి సంఘాల నోరు మూయించినట్లైంది. అయితే అసలు వాస్తవం ఏంటో 'వార్తా' దినపత్రికలో వెలుగులోకి తెచ్చింది. అసలు విచారణ జరిపి విద్యార్థిని తల్లితో మాట్లాడారు. అసలు విషయాన్ని ప్రచురించడంతో చాలా మందికి బాలిక అదృశ్యం కేవలం కల్పితమని, ఇది దుష్ప్రచారమే అని తెలిసిపోయింది. ముందుగానే 'వార్తా' పత్రికలో కథనం రావడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## జాతీయస్థాయి క్రీడా పోటీల్లో అర్హత సాధించిన డీఏవీ విద్యార్థులు



పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

స్థానిక డీఏవీ కేటీపీఎస్ స్కూల్ విద్యార్థులు ఈ నెల 17,18 తేదీల్లో జరిగిన పోటీల్లో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డీఏవీ జోనల్ లెవల్ క్రీడల్లో పాల్గొని టేబుల్ టెన్నిస్‌లో బాలురు ప్రథమ బహుమతిని, బాలికలు విభాగం నుంచి కూడా ప్రతమ బహుమతిని సాధించారు. బ్యాడ్మింటన్‌లో ద్వితీయ బహుమతి, కరాటేలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. ప్రేమాసిస్, రాధాకృష్ణ, భార్గవ్‌సాయి, దీపిక, భువనసత్య, లక్ష్మీ త్రివేణి, రిత్విక్‌శ్రీ, చరణ్‌య, హరిణి, కీర్తన్, అశ్వన్‌నాయక్, ఖాదర్, శివగోపాల్, వర్షిత్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్ష స్వీకరించిన కొత్వాల



పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:

డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అయ్యప్పస్వామి దీక్ష స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పేరొందిన పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం తెల్లవారు జామున దేవాలయ పూజారి బృందావనం నర్సింహమూర్తి కొత్వాలకు మాలధారణ చేశారు. ఇప్పటి వరకు 22 సార్లు దీక్ష చేశానని, ఇది తనకు 23వ సారి అని కొత్వాల అన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

మల్లార్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామంలోని జ్యోతి సాయి, వెంకటేశ్వర, సంతోష్ సాయి, డిసిఎంఎస్ ఎరువుల, పురుగు మందుల దుకాణాల్లో గురువారం మండల వ్యవసాయా అధికారి ముంజ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నాణ్యత ప్రమాణాల పరీక్ష కొరకు పలు నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు ఎరువులు కొనుగోలు చేసేందుకు ఆధార్ సహాయంతో ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే తీసుకోవాలని తెలిపారు. పురుగు మందులు కొనుగోలు చేసే సమయంలో బిల్లులు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందుల దుకాణంలో చోరీ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం నిజాంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మి గణేష్ ట్రేడర్స్ పురుగుల మందుల దుకాణంలో బుధవారం రాత్రి ఛోరీ జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మకాలు చేసి తాళం వేసి యజమాని వెళ్లారు. ఉదయం వచ్చి పరిశీలించడంతో తాళం పగలగొట్టి క్యాస్ డెస్క్‌లో ఉన్న రూ.50 వేలు కనిపించ లేదు. దీనితో ఇల్లెందు పోలీసులకు పురుగుల మందుల దుకాణం యజమాని ఫిర్యాదు చేశారు. వెంటనే ఇల్లెందు సీఐ బానోత్ రాజు, ఎస్ఐ రాజేశ్‌లు దుకాణాన్ని పరిశీలించారు. జరిగిన దొంగతనంపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.  సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవి ఉంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవని సీఐ రాజు తెలిపారు. ఇదిలా ఉండగా ఇల్లెందు పట్టణం నడివడ్డున ఉన్న శివాలయంలో కూడా దొంగతనం జరిగినట్లు సమాచారం. అక్కడ బీరువాలో పూజారి దాచి పెట్టిన రూ.90 వేలు అపహరించినట్లు తెలిసింది.

## 16 క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం పట్టివేత



ఇల్లెందు, ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి పోలీసులు సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సత్యనారాయణపురంలో అక్రమంగా 37 బ్యాగుల్లో 16 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు సమాచారం అందడంతో వెళ్లి పరిశీలించగా, బియ్యం ఉన్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వైరా,అక్టోబర్20,ప్రభాతవార్త:

అనుబంధ తెలంగాణ ప్రగతిశీల మున్సిపాల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాల్ కమీషనర్ పి.అనితకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇఫ్ట్యు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి వై.బాబు మాట్లాడుతూ ఏపివో మున్సిపాల్ కార్మికులకు నెలకు రూ.21వేలు ఇతరత్రా అలవెన్సులు రూ.5వేలు మొత్తం రూ.26వేలు చెల్లిస్తున్నారని అన్నారు. తెలంగాణ హైదరాబాద్ జిహెచ్ఎంసిలో రూ.19వేలు, రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలో కేవలం రూ.15వేలు చెల్లిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2021 పిఆర్‌సి ప్రకారం కనీస బేసిక్ రూ.19వేలుగా ధృవీకరించారని, దీనిపై 30% ఫిట్‌మెంట్ అమలు చేయాలని, కాని పిఆర్‌సి అమలుకావడం ఒక పక్క అధిక ధరలు ఆకాశాన్నంటుతున్న వాటికి అనుగుణంగా రూ.26వేలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్యు నాయకులు పాల్గొన్నారు.




## పెదమిడిసిలేరు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

చర్ల ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పెద మిడిసిలేరు గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల నందు ఐటిడిఏ భద్రాచలం, వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కొదండ రామయ్య ఎంపీపీ, నారాద లక్ష్మి సర్పంచ్, ఎంపీటీసీ రామరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రజల కొరకు ఐటిడిఏ, ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్స్ అందర్నీ ఒక చోటకు తీసుకొని రావడం చాలా సంతోషమని, ఇలాంటి క్యాంపులు ఇంకా ఎన్నో జరపాలని పై అధికారులను కోరుతున్నామని అన్నారు. డిప్యూటీ డిఎం, హెచ్ఓ దా.రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ క్యాంప్ నందు అన్నీ రకాల రక్త పరీక్షలు చేస్తారని, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ కూడా చేస్తారని, అందరికి ఉచితంగా మందులు ఇస్తారని, అవసరమనుకుంటే ఉన్నత ఆసుపత్రికి తీసుకొని వెళ్లి, చికిత్స చేస్తారని తెలియజేశారు. ఈ శిభిరంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ విజేందర్, చెవి, ముక్కు వైద్య నిపుణులు డాక్టర్ నరేష్, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ సాయికిరణ్, స్త్రీల వైద్య నిపుణుల డాక్టర్ అర్చు, అప్తాలమిక్ వినయ్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఇందులో 81 మంది గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, 53 మంది పిల్లలకు చికిత్స, 257 మందికి సాధారణ పరీక్షలు, 32 మందికి రక్త పరీక్షలు, 27 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఎస్ఎన్ పురం, వైద్య సిబ్బంది, ఐఎస్డిఎస్ సిబ్బంది, ఐటిడిఏ వైద్య సిబ్బంది హెచ్ఈఓ దుర్గయ్య, డిపీఎంఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం పీహెచ్‌సీలో అంబులెన్స్ సర్వీసును పునఃరుద్ధరించాలి

### -బీఎస్‌పీ మండల అధ్యక్షులు సరియం భీం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం పీహెచ్‌సీలో గత రెండు వారాలుగా అంబులెన్స్ (108) అందుబాటులో లేదని, అంబులెన్స్ రిపేర్ కావడంతో పీహెచ్‌పీ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలు అత్యవసర పరిస్థితులో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అంబులెన్స్ సర్వీసును పునఃరుద్ధరించాలని, దుమ్ముగూడెం మండల బీఎస్‌పీ మండల అధ్యక్షులు సరియం భీమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితులలో 108 సర్వీసు చర్ల, భద్రాచలం నుండి దుమ్ముగూడెం మండలానికి రావడానికి సమయాభావం ఎక్కువ పడుతుందని, అత్యవసర పరిస్థితులలో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని 108 సర్వీసును తక్షణమే పునఃరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.



## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా బండారుగూడెం పాఠశాల

### -జడ్పీటీసీ తెల్లం సీతమ్మ

### -డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన జడ్పీటీసీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉందని, విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యాలతో పాటు విద్య కూడా కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా అందుతుందని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ అన్నారు. బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఐటీసీ ఎంఎస్‌కే సౌజన్యంతో నిర్మిస్తున్న డైనింగ్ హాల్ నిర్మాణానికి గురువారం దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రతి తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంలో ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్ కృషిని ఆమె అభినందించారు. ఎంతో మంది ఈ ప్రాంతం నుండి ఉన్నత చదువులు చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు, డాక్టర్లుగా, లాయర్లుగా స్థిరపడ్డారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టిందని, తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వం పాఠశాలలో చదువకునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలంటే చిన్న చూపును విడనాడాలని ఆమె తల్లిదండ్రులకు తెలిపారు. అనంతరం విద్యకమిటీ ఆధ్వర్యంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మను ఐటీసీ పీఎస్‌పీడీ ఛీఫ్ మేనేజర్ చెంగల్‌రావు, ఐటీసీ ఎంఎస్‌కే హెడ్ జేపీ ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణను గ్రామపంచాయతీ సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లిథియా, ఐటీసీ ఎంఎస్‌కే వాష్ ప్రతినిధులు రాజ్‌కుమార్, సునీల్, ఎంఎస్‌కే ఇంజనీర్ సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వీ.సీతారాం, టి.వంశీమోహన్, బీ.రవి, ఆయా తిరుపతమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది నర్సింహారావు, వినోద్, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## హిందువుల విశ్వాసాలను కించపరిస్తే ఊరుకోం

సారపాక ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలో గురువారం దుర్గావాహిని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దుర్గావాహిని బూర్గంపహాడ్ పూర్తి సమన్వయ కార్యకర్త చక్కా కళ్యాణి మాట్లాడుతూ .. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రదేశాలలో ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందేనని, పరీక్షకు హాజరైన హిందూ మహిళల పట్ల తెలంగాణ ప్రభుత్వ అధికారులు అత్యంత దారుణంగా వ్యవహరించారని, తనిఖీల పేరుతో మహిళల మంగళసూత్రాలు, నల్లపూసలు, గాజులు, ముక్కు పుడకలు, చెవి దిద్దులు, కాళ్ళ పట్టీలు, చేతికి కట్టుకున్న కాశీ దారాలు, మత చిహ్నాలు కలిగిన దారాలు అన్నింటి తీసి వేయించడం,



గాజులు రాకపోతే పగులగొట్టి తొలిగించారని హిందువుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తించి హిందువుల నమ్మకాలను ఘోరంగా అవమానించిన అధికారులు ముస్లిం మహిళలను మాత్రం ఎలాంటి తనిఖీలు లేకుండా బురఖాలతోనే పరీక్ష హాలులోకి పంపించారని హిందువుల పట్ల వివక్ష చూపించనట్లు కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలా ముస్లింల కోసం పని చేస్తూ హిందువులను పదే పదే అవమానిస్తే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదనీ, విశ్వహిందూ పరిషత్, దుర్గావాహిని కార్యకర్తలు హిందువులను చైతన్య పరిచి ఓట్ల రూపంలో తెలంగాణ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, జాతీయ వార ప్రభుత్వం వచ్చేలా చేస్తామని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గావాహిని జిల్లా సహ సంయోజిక చక్కా నిహారిక, దుర్గావాహిన బూర్గంపహాడ్ ప్రఖండ సంయోజిక బూరం ప్రియాంక, సహ సంయోజిక ఈదలపరపు పుష్పలత, మండల సంయోజిక కొమ్మిడి శ్రావణి, మండల సహ సంయోజిక కౌలూరి మానస, చిక్కాల నాగజ్యోతి, కొమ్మిడి సౌమ్య, బూరం నాగలక్ష్మి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని నిరసన దీక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువు దగ్గర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇల్లు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు కుల మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ దీక్షకు సీపీఐ పార్టీ పట్టణ నాయకులు సాయికుమార్, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద జిల్లా నాయకులు కెచ్చెల కల్పనలు సంఘీభావంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ భూమి అనేకం కబ్జాలకి గురైందని, పేదలు ఉంటానికి గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వ యంత్రాంగం వెంటనే తొలగిస్తుందని, డబ్బున్న పలుకుబడి గల వ్యక్తుల చేతుల్లో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ముందుకు రాదని అన్నారు. గతంలో మనుబోతుల చెరువు దగ్గర తాత్కాలిక గుడారాలు, గుడిసెలు వేసి నిరుపేదలు తమకు ఇంటి స్థలం, ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగిందని,



ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిరుపేదల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భద్రాచలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మానాన్ని ప్రతిగధిగా పూర్తిగా చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మనుబోతుల చెరువు ప్రాంతంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ వద్ద దీక్ష చేస్తున్న శిభిరం వద్దకు సమాచారం తెలుసు కున్న భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ వచ్చి బాధితుల యొక్క వినతిపత్రాన్ని తీసుకోవడం జరిగింది. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ .. ఇట్టి సమస్య నా దృష్టిలో ఉందని, అర్హులైన పేదలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, బాధితులు ఇచ్చిన ధరఖాస్తులను పరిశీలించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సోమ నరేష్ కుమార్, మండల కన్వీనర్ బొడ్డు సత్య నారాయణ సత్తిబాబు, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు శెట్టి బాలాజీ, సతీష్, సురేష్, మహాజన మహిళా సమైఖ్య నాయకులు ఇల్లం దుల హేమలత, పార్వతి, మేకల శ్రీలత, సన ఈశ్వ రమ్మ, గద్దల కృష్ణవేణి, ఏల్పుల రాణి, దుర్గా దేవీ, గౌతమి, సమ్మక్క పాల్గొన్నారు.

# బోద వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బోనకల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

బోధ వ్యాధి నివారణలో సామూహిక మందులు మింగించే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీలోని అంగన్వాడీ సెంటర్లో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, సర్పంచ్ సైదానాయక్‌లు మందులు వేసి ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో స్థానిక సర్పంచ్‌లు అర్హులైన వారికి మందులు వేశారు. మండలంలోని 22గ్రామాలలో ఎండీఎ ప్రోగ్రాం నిర్వహించారు. 250జనాభాకు ఒకరిని నియమించారు. 500 జనాభాకు 163మందిని నియమించి 82టౌన్‌లుగా విభజించి 16మంది సూపర్‌వైజర్స్‌ని నియమించారు. ఈ సందర్భంగా పల్లెదవాఖానా డా॥, సీహెచ్‌వో పి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్స్ ఎం దానయ్య,



రాజ్యలక్ష్మి, ఎఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్, ఐకెపి, వాలంటీర్స్ పాల్గొని మొదటి రోజు విజయవంతం చేశారు. మిగిలిపోయిన వారికి ఈ నెల 21,22వ తేదీలు 2రోజులలో పూర్తిచేయటం జరుగుతుందని తెలిపారు. గురువారం అర్హులైన 36,916కి గాను 18,826మందికి పైలేరియా నివారణ మందులు అందజేవారు. ఈ నెల 21,22వ తేదీలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామాధికారులు, మండల అధికారులు, విజయవంతం చేయుటకు సహకరించాలని పీహెచ్‌సి వైద్యాధికారి డా॥ టి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డా॥ టీ శ్రీకాంత్, సర్పంచ్ సైదానాయక్, ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, సీహెచ్‌వో పి శ్రీనివాసరావు, ఎఎన్‌ఎం సరస్వతి, ఆశా దుర్గా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**– తూటికుంట్ల గ్రామంలో..**

బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో గురువారం బోధకాలు రాకుండా డీఈసి మాత్రలు వేయించారు. గ్రామంలో 3టీములుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నోముల వెంకటనర్సయ్య, బోనకల్ మండల ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఆశాలు, అంగన్వాడీ టీచర్స, బోనకల్ పీహెచ్‌సీ దానయ్యలు పాల్గొన్నారు.




## మృత్యుంజయ స్వామికి లింగాల పూజలు



**మధిర, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

పట్టణంలోని వైరా నది సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి వారికి గురువారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, ఆలయ పూజారి సత్యనారాయణశర్మ, కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఈ నెల 26 నుండి ప్రారంభం కానుననన కార్తీకమాస ఉత్సవవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో నెల రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక పూజలు కార్యక్రమాలకు సంబంధించిన దేవస్థానం ప్రత్యేక అభిషేక, అహ్వాన పత్రికను ఆయన విడుదల చేశారు. అనంతరం వైరా నదిపై నూతనంగా నిర్మించిన ఆనకట్ట స్నాన ఘట్టాలు పరిశీలించిన ఆయన ఇక్కడ ఇంకా చేపట్టవలసిన పనులపై స్థానికులు తెరాస నాయకులతో అడిగి తెలుసుకుని ఈ మేరకు సంబందిత శాఖల అధికారులతో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి అయేనయలా చర్యలు చేపడతామని లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'ఆర్టీసీ' ని ఆదరించండి: ఆర్టీసీ డీఎం

**మధిర, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

ప్రభుత్వ రంగ సంస్థగా ఉండి ప్రజలకు సురక్షితమైన రవాణా సేవలను అందిస్తున్న ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని మధిర డిపో మేనేజర్ దేవదానం కోరారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో బాగంగా గురువారం సిరిపురం గ్రామంలో డిపో మేనేజర్ ఆద్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్టీసీ విద్యార్థులకు, వృద్దులకు, వికలాంగులకు ఆర్టీసీ సంస్థ ప్రయాణంలో భాగంగా ఇస్తున్నచార్జీలలో రాయితీతో పాటు సీట్ల రిజర్వేషన్లు , ప్రత్యేక టూర్ ఫ్యాకేజీలు తదితర విషయాలను వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు సురక్షితంగా గమ్యస్థానాన్ని చేర్చేందుకు సంస్థ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నారని, ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని , ప్రయాణాలకు తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులలోనే



ప్రయాణించాలని దేవదానం కోరారు. ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడంలో భాగంగా ప్రజుల తోడ్పాటు అందించాలని, ఇందుకు అవసరమైన సూచనలు, సలహాలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్ టీపీ మధిర కో-ఆర్డినేటర్‌గా మద్దెల

**మధిర, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**



వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ కో- ఆర్డినేటర్‌గా రిటైర్‌నడ సీఐ ఆ పార్టీ దళిత విబాగం జిల్లా అద్యక్షులు డా॥మద్దెల ప్రసాదరావును నియమిస్తూ గురువారం పార్టీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ.... మధిర నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మధిర నియోజకవర్గంలో ఇప్పటివరకు పార్టీ కార్యక్రమాల్లో తనతో పాటు పనిచేసిన సహచరులు సీనియర్ నాయకుల సూచనలతో నియోకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి మధిర నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు రాష్ట్ర అద్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర కోఆర్డనేటర్ వాడుక రాజగోపాల్, జిల్లా అద్యక్షులు లక్కినేని సుదీర్, రాష్ట్ర ప్రతినిధి పిట్టా రామిరెడ్డి, రాష్ట్ర నాయకులు శీలం చెన్నారెడ్డి, పాలేరు నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అద్యక్షురాలు గడిపల్లి కవితలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలకు దరఖాస్తులు

## - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ప్రాణాలను సైతం అర్పించి దేశానికి సేవ చేసిన పోలీసులను గుర్తు చేసుకుంటూ నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు పాల్గొనాలని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థినీ విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలో (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు) పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన ఉంటుందన్నారు.

అదేవిధంగా డిగ్రీ మరియు ఆపై చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు మరియు పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరుగుతాయని, ఈ వ్యాసరచనలను ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 24 వరకు సమర్పించాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు సంబంధిత పోలీసు సూపరింటెండెంట్ బహుమతి ప్రధానం చేస్తారు. అదేవిధంగా ఈ వ్యాస రచనలను సంబంధిత జిల్లా అధికార సోషల్ మీడి పేజీలలో పోస్టు చేయడం జరుగుతుందన్నారు.

## దళితబందు యూనిట్లను పరిశీలించిన నందిని



**మధిర, అక్టోబర్ 20, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళిత వార్గల అభ్యున్నతికై అమలు చేస్తున్న దళితబందు పథకం కింద మండలంలో స్థానిక ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన యూనిట్‌లను ఎమ్మెల్యే సతీమణి మల్లు నందిని గురువారం పరిశీలించారు. రాయపట్నం, మహాదేవపురం, ఇల్లూరు గ్రామాలలో లబ్దిదారులు మరియమ్మ, ఆదూరి శ్రీను, కోట రమేష్‌లకు మంజూరైన యూనిట్లకు సంబందించి గేదెల కోసం వేసిన షెడ్లను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుటూ... రానున్న రోజులలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు పథకం అమలు అవుతుందని అన్నారు. ఎవరికి వారే వారు ఎంపిక చేసుకున్న యూనిట్లను సద్వినియోగం చేసుకుంటూ 10మందికి ఆసరా కల్పించేలా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, పారుపల్లి విజ్‌కుమార్, మోదుగు బాబు, అల్లాడి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్‌ఎస్ నేతలు

**పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని 12వ వార్డులో అటో డ్రైవర్ జూపాక మోజెస్ బుదవారం అకాల మరణం చెందగా, గురువారం జూపాక మోజేస్ ప్రార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పరకాట పట్టణ అద్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, స్థానిక కౌన్సిలర్ బండి రాణి- సదానందంగౌడ్, దామరంచపల్లి సర్పంచ్ జూపాక నీల- నీలంబ్రం, ఎంపీటీసీ బొట్ల కవిత- రవిసామ్రాట్, ధర్మారం మాజీ సర్పంచ్ ఈసంపల్లి బుచ్చయ్య ఉన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

**జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి**

**పరకాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టియూడబ్ల్యూజ (ఐజేయూ) ఆధ్వర్యంలో ఐక్యంగా ముందడుగు వేసినప్పుడే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(ఐజెయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అన్నారు. గురువారం పరకాట పట్టణంలోని లలితా కన్వేన్షన్ హాల్‌లో డివిజన్ స్థాయి జర్నలిస్ట్‌ల సమావేశం అంకేశ్వరపు ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా అనేక ఒడుదుడుకులు ఎదుర్కొన్నా యూనియన్ సభ్యుల సహకారంతో వాటన్నింటిని ఎదుర్కొనిందని అన్నారు. ఈ క్రమంలో అనేక యూనియన్లు ఏర్పడ్డాయని అయితే అవేవీ కూడా జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి పోరాడిన దాఖలాల్లేవన్నారు. ఈ నేపథ్యంలో టియూడబ్ల్యూజే(ఐజేయూ)లో కొనసాగుతూ ఇతర యూనియన్ల వైపు వెళ్లిన వారంతా కూడా అక్కడ నాయకుల స్వార్థ విధానాలను గుర్తించి తిరిగి టియూడబ్ల్యూజేలో కొనసాగడానికి ఆసక్తి చూపారన్నారు. ఇక యూనియన్‌కు అండగా నిలవడంలోనూ, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం కోసం చేపట్టిన ఉద్యమాల్లోనూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించిన టియూడబ్ల్యూజె సభ్యులు, నాయకులు, యూనియన్‌కు ఇచ్చిన సమకారం అద్భుతమన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ చూపిన చొరవ కారణంగానే అందరికి అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు లభించాయని చెప్పారు. అలాగే గృహ నిర్మాణంలోనూ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి జర్నలిస్టులకు గృహ నిర్మాణం చేపట్టేలా కృసి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి మదు, అంజన్‌రావు, సిరిపురం తిరుపతిరెడ్డి, కంకణాల సంతోష్ బొచ్చు పురుషోత్తం, అల్లే రామారావు, గడ్డం బాలరాజు, రెపాల నర్సింహరాములు పాల్గొన్నారు.




## రోస్టర్ రిజిష్టర్ తనిఖీ చేసిన ఎస్సీ,ఎస్టీ బృందం

*కొత్తగూడెం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో గురువారం జీఎం పర్సనల్ ఆనందరావు ఛాంబర్‌లో సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘ చీఫ్ లైజన్ ఆఫీసర్లు, తొమ్మిది మందితో కూడిన బృందం తనిఖీ చేశారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, అధికారుల పదోన్నతులకు సంబంధించి రూలాఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిష్టర్లను సింగరేణి ప్రధాన కార్యాలయంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ కుమార్‌రెడ్డి, ఏజీఎం పర్సనల్ దీక్షితులు, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, ఎస్సీ లైజన్ ఆఫీసర్లు మాలకొండయ్య, కలవల చంద్రశేఖర్‌రావు, జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కనుకుల తిరుపతి, ఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాలు అందజేత

*కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన కార్మికులు, ఉద్యోగుల అర్హత కలిగిన వారసులకు గురువారం కారుణ్య నియామక పత్రాలను ఏరియా జీఎం జక్కం రమేష్ అందించారు. మొత్తం 14 మందికి వీటిని అందించారు. ఉద్యోగం పొందిన వారు సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎస్‌వోటు జీఎం రమేష్, డిప్యూటీ జీఎం సామ్యూల్ సుధాకర్, ఎస్‌వోఎం కరుణాకర్, సీనియర్ పీవోలు సుధాకర్, మజ్జి మురళి, అనూష, లవన్‌కుమార్, ఉమర్, సాగర్‌లు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో శాంతియుత ర్యాలీ

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

స్థానిక కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్ వద్ద గణేష్ టెంపుల్ వరకు యువత ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌లో భాగంగా కుక్కల పవన్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్ యూనియరన్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు కొత్తగూడెంలోని స్థానిక యువకులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. డీపీఆర్‌వో శీలం శ్రీనివాస్, షీటీమ్ సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ర్యాలీని ప్రారంభించారు. ఈ శాంతిర్యాలీలో సురేష్, నగేష్, కిరణ్, సాయి, వేణు, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



# మానవసేవే మాధవ సేవ : ఎమ్మెల్యే

*పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

మానవసేవే మాధవ సేవ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. చేతన, ఏకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. పాల్వంచలోని లారీ అసోసియేషన్ హాల్‌లో 10 మంది నిరుపేద మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, టీవీపీఎస్ వ్యవస్థాపకుడు గుండపనేని సతీష్, రషీద్, డాన్సర్ జానకీరాం, పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది



ప్రకాష్, వెంకటేశ్వర్లు, లగడపాటి రమేష్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేలో వార్షిక రక్షణ పక్షోత్సవాలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని మాట్లాడారు. రక్షణపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన కార్మికులకు సూపర్‌వైజర్లకు బహుమతులు అందించారు. ఇన్‌స్పెక్షన్ టీం కన్వీనర్ అల్లి రాజేశ్వరరావు, ఏజెంట్ రవీందర్, సేఫ్టీ ఆఫీసర్ శాకీర్, కూసన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు అందజేసిన జెడ్పీ చైర్మన్

*కొత్తగూడెం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్‌కు కేటాయించబడిన ధరఖాస్తులను పరిశీలించి వాటి నుంచి 9 మంది ధరఖాస్తుదారులకు కార్యాలయ సహాయకులుగా (అటెండర్) కారుణ్య నియామకం ద్వారా ఉత్తర్వులను జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అందించారు. పంచాయతీరాజ్‌శాఖలో మినిస్టీరియల్ సిబ్బందిగా, ఉపాధ్యాయులుగా, కార్యాలయ సహాయకులుగా పనిచేస్తూ అకాల మరణం పొందిన ఉద్యోగులలో, అర్హులైన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి కార్యాలయ సహాయకులుగా కారుణ్య నియామకం ద్వారా ఉత్తర్వులు అందించారు. విద్యాలత, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మీలు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో జీఎం పర్సనల్ పూజలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

అశ్వాయుజ మాస కృష్ణపక్ష దశమి గురువారం కొత్తగూడెంలోని గౌతంపూర్ సాయిబాబా మందిరాన్ని జీఎం పర్సనల్ బసవయ్య ముఖ్య అతిథిగా దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సింగరరేణీయులందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎం పర్సనల్ శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు శంకర్, రమాదేవి, రామకృష్ణరెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ

*పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



జీవనోపాధికి ఇబ్బంది పడుతున్న నిరుపేద మహిళలకు చేతన ఫౌండేషన్ సంస్థ, ఆర్గనైజర్ గుండపనేని సతీస్ ఆధ్వర్యంలో 10 కుట్టు మిషన్లను అందించారు. మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్‌ల చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. గత కొద్ది నెలల క్రితం టైలర్స్‌డే నాడు హైస్కూల్ రోడ్‌లో జరిగిన కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ నిరుపేద మహిళలకు రెండు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం చూశామని, ఆ కార్యక్రమం ద్వారానే ఇప్పుడు వీటిని అందించినట్లు వారుర తెలిపారు. అనంతరం చిన్నారి యామిని నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, డాన్స్ మాస్టర్ జానకీరాం, వెంకటేశ్వర్లు, నయీం, సత్యవతి, వేముల వెంకటేశ్వర్లు, కాశీలు పాల్గొన్నారు.



## కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు జీతాలు వెంటనే ఇవ్వాలి

**-టీసీటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**

*ఆళ్ళపల్లి ప్రభాతవార్త:*



కేజీబీవి పాఠశాలలో పనిచేస్తున్న అకౌంటెంట్ వర్కర్లకు గత నాలుగు నెలల నుండి వారికి రావాల్సిన జీతాలు తక్షణమే విడదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని కేజీబీవి పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో పనిచేసే అకౌంటెంట్ వర్కర్లకు 4 నెలల జీతాలు లేక వారి కుటుంబ పోషణకు ఇబ్బంది కరంగా ఉందని, తక్షణమే అకౌంటెంట్ వర్కర్స్‌కు జీతాలు వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలానే ఉపాధ్యాయులకు రావాల్సిన టీఏడీఏలను దీపావళి పండుగ సందర్భంగా ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షులు ప్రేమ్ సింగ్, జిల్లా బాధ్యులు బాల్ సింగ్, బుచ్చి రాములు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టేకులవాగు ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లందేలా చూడండి

**- ఐబీ అధికారులను**

**ఆదేశించిన ఆర్డీవో స్వర్ణలత**





*చంద్రుగొండ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* చంద్రుగొండ మండలంలోని తుంగారం పంచాయతీ జర్పులతండా గ్రామంలోని టేకులవాగు ప్రాజెక్టుని గురువారం కొత్తగూడెం ఆర్డీవో స్వర్ణలత పరిశీలించారు. రైల్వేలైన్ నిర్మాణంతో టేకులవాగు ప్రాజెక్టు నుంచి నీళ్ల రావడం లేదని, ఆయకట్టు రైతులు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపద్యంలో ఆర్డీవో స్వర్ణలత టేకులవాగు ప్రాజెక్టు పరిశీలించారు. ఎలా చేస్తే రైతులకు నీళ్ల అందు తాయో పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేసి ఇవ్వాలని ఐబీ డీఈ కృష్ణశంకర్‌ని ఆదేశించారు. జర్పులతండా గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన సమీపంలోని ఇళ్లకు పరిహారం ఇవ్వలేదనిబాధితులు ఫిర్యాదు చేశారు. సుజాతనగర్, చంద్రుగొండ తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, రవికుమార్, ఎంపీపీ పార్వతి, బీలు రాముడు, ఆర్ఐ ముత్తయ్యలు పాల్గొన్నారు.




## గొత్తికోయలకు సోలార్ లైట్లు అందజేత

*చంద్రుగొండ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



మండలంలోని మద్దుకూరు పంచాయతీ శివారు మంగళబోడు గ్రామంలో నివసిస్తున్న గొత్తికోయలకు చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోలార్ లైట్లను అందించారు. ట్రీట్ కాస్– వీ బిట్ ఫౌండే షన్ ఇదుపుల రాజు, ఇదుపుల సుందర్ ఆధ్వర్యంలో ఈ లైట్లను పంపిణీ చేశారు.

# చింత ఎల్లయ్య ఆదర్శప్రాయుడు



*చుంచుపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* నేటితరం యువతరానికి, మేధావులకి చింతల ఎల్లయ్య ఆదర్శప్రాయుడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, సింగరేణి మాజీ చీఫ్ ఫైనాన్స్ మేనేజర్ చింతా ఎల్లయ్య సంస్మరణ సభ గురించి ఆయన స్వగృహంలో నిర్వహించారు. సింగరేణి సంస్థలో ఉన్నత స్థాయి అధికారి హోదాలో ఉన్న చింత ఎల్లయ్య కార్మికులకు ఎనలేని సేవలందించారని అన్నారు. పదవీ విరమణ అనంతరం సింగరేణి, ప్రభుత్వ ఉద్యోగాల కోసం జరిగే పోటీ పరీక్షలకు ఎందరో యువతి, యువకులకు ఉచిత శిక్షణను అందించి వారికి ఉపాధి చూపారన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌ఫాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, బరిగెల సంపూర్ణ, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, సోమయ్య, ఎల్లయ్య, చింతా వెంకటరమణ, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## తొలిమెట్టును పరిశీలించిన రాష్ట్రస్థాయి మానిటరింగ్ సభ్యులు

*జూలూరుపాడు, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



తొలిమెట్టు కార్యక్రమంలో రాష్ట్రస్థాయి మానిటరింగ్ సభ్యులు, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారీ మండలంలోని దండుమిట్టతండా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులను తొలిమెట్టు కార్యక్రమంలోని విద్యాప్రమాణాలను, ఉపాధ్యాయుల బోధన తీరు లైబ్రరీ, బోధన సామాగ్రి మొదలగు వాటిని పరిశీలించారు. విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కారర్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు నాగరాజశేఖర్, ఎస్‌కే సైదులు, మండల విద్యాధికారి వెంకట్‌లు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* ఆన్‌లైన్ ద్వారా వ్యాసరచన పోటీల్లో జిల్లాలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవాన్ని ఈ నెల 21న జరుపుకుం టున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు తెలంగాణ పోలీస్‌శాఖ నిర్వహించే ఆన్‌లైన్ వ్యాసరచన పోటీల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ వ్యాసరచన పోటీలు విద్యార్థుల విద్యార్హతను బట్టి రెండు అంశాలపై నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరుల పాత్ర', డిగ్రీ, ఆపై విద్యార్థులకు 'సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు, పోలీసుల పాత్ర' అనే అంశంపై జరుగుతాయన్నారు.

## ఖార్గే నియామకం పట్ల హర్షం

*జూలూరుపాడు, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ అధ్యక్షుడుగా మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించడం పట్ల జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సీనియర్ నాయకులు విలేఖరులతో మాట్లాడారు. సీనియర్ నాయకుల నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతమై రానున్న నియోజకవర్గ పురోగాభివృద్ధికి నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణ, ముత్తినేని రామయ్య, లకావత్ లచ్చు నాయక్, చాపలమడుగు నరసింహారావు, మందా బాబు, తాళ్లూరి అచ్చయ్య, సాయి, అజయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలి

*సుజాతనగర్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ మండల మహాసభలు గండమల భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, వీర్ల రమేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, వీరు, మురిపిటి నాగేష్, సోలం నాగరత్నమ్మ, అంజమ్మ, కైరూన్‌బీ, జబ్బ, నాగమణిలు పాల్గొన్నారు.




# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:* మానసికంగా కృంగిపోయిన వ్యక్తి ఎవరూ లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కొత్తగూడెం పోలీసులు తెలిపారు. బూడిదగడ్డ ఏరియాకు చెందిన కానిగంటి రమేష్ (35) సెల్ రిపేర్లు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ముగ్గురు ఉన్నారు. ఇటీవల తన తల్లి చనిపోవడంతో రమేష్ మానసికంగా కృంగిపోతున్నాడు. తన అన్నయ్య మహేష్ వద్దనే ఉంటున్నాడు. ఈ నేపద్యంలో వారి పాత ఇంటికి వెళ్లి దూలానికి ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు.

# అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:**
అన్నివర్గాల అభివృద్ధే టీఆర్ఎస్ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు మండల ముదిరాజ్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్ల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని, ముదిరాజ్లు అన్నిరంగాల్లో ఎదగాలన్నారు. మణుగూరు మండల కేంద్రంలో ముదిరాజ్ కమిటీ కమ్యూనిటీహాలు నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తొలుత ప్రభుత్వవిప్ రేగాకు మండల కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్లు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సమావేవంలో మండల ముదిరాజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ప్రభుత్వవిప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:**
మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించి పరిశీలించారు. ఆయన అన్నివార్డుల్లో చికిత్స పొందుతున్న వారిని కలిసి పరామర్శించి అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ పంచగిరి గిరిప్రసాద్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట ప్రయోజనాలు యాదాద్రి జిల్లాకు

**ఆయిల్ఫెడ్లో రూ.కోటి అధికార దుర్వినియోగం**
**అక్రమ రవాణా చార్జీల వ్యవహారంలో పెద్దమనుషులు**
**ఈ అన్యాయాన్ని రైతాంగమంతా ప్రతిఘటించాలి**
**ఆయిల్ఫెడ్ గ్రోవర్స్ సొసైటీ ఆరోపణలు**



**దమ్మపేట/దమ్మపేట రూరల్ : ప్రభాతవార్త**
అశ్వారావుపేట పరిసర ప్రాంతాల పామాయిల్ రైతుశ్రమ దోపిడీకి గురైందని తెలంగాణా ఆయిల్ఫెడ్ గ్రోవర్స్ సొసైటీ (అశ్వారావుపేట జోన్) తీవ్రంగా ఆరోపించింది. ఈనూతన సంఘ కార్యదర్శి తుంబూరు మహేశ్వరరెడ్డి అధ్యక్షతన గురువారం దమ్మపేటలో ఏర్పాటయిన విలేకర్ల సమావేశంలో ఆయనే మాట్లాడుతూ.., అశ్వారావుపేట-అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీల పరిధిలో, ఈ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా వెలువడే కాలుష్యం, దాని నియంత్రణకు అమలు కావలసిన అనేక సంక్షేమ పథకాల నిధులను ఓ కీలక ప్రజాప్రతినిధి స్థానిక ప్రజల ప్రయోజనాలకు తలదీపం పెట్టి, తరలించుకుపోయారని ఆరోపించారు. దాదాపు రూ.కోటి విలువైన ప్రజాహిత పనులను వనపర్తి, యాదాద్రిజిల్లాలకు అక్రమంగా మళ్ళించుకున్నార న్నారు. నిజానికి ఫ్యాక్టరీలు ఇక్కడ ఉండగా, దీని ప్రభావిత ప్రాంతాల్లో వీటిని ఖర్చు చేయాలని, కాలుష్య నివారణకు, రహదారులకు, ఇలా అనేక రకాలుగా మనకు వినియోగించాల్సిన, ఫండ్ని ఎక్కడో సంబంధం లేని జిల్లాలకు ఏవిధంగా పట్టుకుపోతారని నిలదీశారు. ఫెడరేషన్లోని ఓ నియంత,,ఇలా ఇక్కడి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆక్షేపించారు. సమాచారహక్కు చట్టం ద్వారా తాము దరఖాస్తు పెట్టగా ఈ నిర్వాకాలు వెలుగుచూశాయన్నారు. అధికారం చేతుల్లో ఉందికదా అని ఇష్టమొచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటే..,బాధిత ప్రజలు చూస్తూ ఉండిపోరని దుయ్యబట్టారు. అదేవిధంగా ఈరెండు ఫ్యాక్టరీల పరిధిలోని "ఎఫ్కోడ్ల" సమగ్ర వివరాలను కూడా సహ చట్టంకింద కోరగా..,వ్యక్తిగత సమాచారం ఇవ్వబోమంటూ సాంకేతిక సాకులను చూపి నిరాకరించారని, ఏరైతుకీ చెందిన వ్యక్తిగత సమాచారాన్ని తెలుసుకోవడం తమ ఉద్దేశ్యం కాదని, ఆమాటకొస్తే వీళ్ళందరి హక్కులను కాపాడటంలో తామే ముందుంటామని అన్నారు. ఈ కోడ్స్లో బడా లోగుట్టులున్నాయని, వాళ్ళ గుట్టు బయటపెట్టడానికే తాము ఈవిషయంలో దరఖాస్తు చేశామన్నారు. వివరాలు ఇవ్వడానికి మొహంచాటేస్తున్నారంటేనే, వాళ్ళు భయపడు తున్నారని అర్థమని, ఎట్టిపరిస్థితు ల్లోనూ నిజాలను ఎవ్వరూ దాచలేరనే సహజత్వాన్ని తెలుసుకోవాలని హితవుపలికారు. 2018 నుంచి 2022 దాకా వివిధ ఎఫ్కోడ్స్లో జమకాబడిన ఎఫ్ఎఫ్బి పరిమాణాన్ని కోరినా వారికి ధైర్యం చాలలేదని వీళ్ళిలానే కబుర్లు చెబితే " తెలంగాణా హైకోర్టులో పిల్" కూడా దాఖలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అప్పుడు ఎలా తప్పించుకుంటారో చూస్తామన్నారు. ఇలా ప్రతీ అంశంలోనూ తెలంగాణా ఆయిల్ఫెడ్ మేనేజ్మెంట్ ప్రవర్తన అనేక అనుమానాలకు తావిస్తున్నదని, తామీ సమస్యమీద రాష్ట్రముఖ్య మంత్రి దృష్టికి కూడా తీసుకువెళుతున్నామని ఆయన చెప్పారు. సిపిఎం అగ్రనాయకులు కె.పుల్లయ్య మాట్లాడుతూ.., సిఎస్ఆర్ నిధులను సంబంధం లేని ప్రాంతాలకు తరలించుకుపోవడం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. పామాయిల్ గెలలను యూనిట్కి తీసుకువెళ్లే ట్రాక్టర్ డ్రైవర్లు, వారి సరుకు ఫ్యాక్టరీలో అన్లోడ్ కానికారణంగా రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నదని, కనీసం వారి విశ్రాంతి కోసం తాత్కాలిక షెల్టర్లు కూడా నిర్మించడానికి మనసురాని ఈ మారాజులకు కనీస మానవత్వం లేకపోవడం విడ్డూరమన్నారు. దమ్మపేట సహకార సంఘ అధ్యక్షులు రావు.జోగేశ్వరరావు మాట్లాడుతూ..,గడచిన నాలుగైదేళ్ళ కాలంలో.. ,కొందరు పెద్దమనుషులు ట్రాన్స్పోర్ట్ చార్జీలను వారి తోటలున్న పరిధిలను దాటి అత్యధిక ధరలు పొందారని, ఈవిషయాలు కూడా రైతులందరి ముందర సమగ్రంగా పెట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. అశ్వా రావుపేటలో తోటలుంటే ఎక్కడో ముల్కలపల్లి నుంచీ, అలానే దమ్మపేట మండలంలోని కొన్ని కీలక ప్రాంతాలనుంచి కొందరు కీలక ప్రముఖులు కూడా ఇలాంటి అక్రమ సౌకర్యాలనే వాడుకున్న వ్యవహారాలు త్వరలో ఆధారాలతో సహా బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో దారా.తాతారావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు సర్వేల పేరుతో ఆదివాసీలను మోసం చేస్తే సహించం -ఏవీఎస్పీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం పోడు సర్వేల పేరుతో ఆదివాసీలను మోసం చేస్తే సహించబోమని ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షులు సోందె మల్లుదొర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోడు వ్యవసాయ రైతులకు సంబందించిన భూములను ఇటీవల ప్రభుత్వం సర్వేలు చేపట్టిందని, ప్రతి పోడు రైతుకు పట్టాలు అందించాలని, ఆదివాసీలను సర్వేల పేరుతో మభ్యపెట్టడం కాదని, ప్రతి ఒక్కరికి పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోడు భూముల సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, గతంలో మాదిరిగా హరితహారం పేరుతో పోడుభూములు లాక్కోవడం లాంటి పరిణామాలు జరిగితే ఆదివాసీలు కలిసి కట్టుగా ప్రభుత్వంపై పోరాడాలకు సిద్ధం అవుతారని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు పోడు రైతులకు న్యాయం జరిగేవిదంగా సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, కాటిబోయిన వెంకటేష్, సోడి సాయి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.



## వయ్యాపుల పుల్లయ్యకు ఘన నివాళి

**ముదిగొండ,అక్టోబర్ 20, ప్రభాతవార్త**
నిరంతరం ప్రజా సేవలో ఉంటూ గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ముందుండి నడిపే నిఖార్సయిన కమ్యూనిస్టు నాయకుడు పయ్యాపుల పూర్ణచందర్రావు (పుల్లయ్య) అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభ్రదం గురువారం పేర్కొన్నారు. మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీపీఎం నాయకుడు పయ్యాపుల పూర్ణచందర్రావు (పుల్లయ్య) సంతాప సభ, పార్టీ జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ....ప్రతి మనిషికి మరణం సహజమని మరణించిన తర్వాత ప్రజలలో జీవించే వారు ఒక కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. పూర్ణచందర్రావు గ్రామంలో గ్రామ పంచాయితీ పంపు ఆపరేటర్గా నిరంతరం గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా కృషి చేశాడన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ముదిగొండలో మరణించిన పార్టీ సీనియర్ నాయకుడు పుచ్చకాయల చిన యలమంద పార్టీ సానుభూతి పరురాలు ఇరుకు గంగమ్మ, పల్లపు శ్రీనుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పయ్యాపుల పూర్ణచందర్రావు సంతాప సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వరనగ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకురాలు బండి పద్మ, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు కె రమ, మాజీ ఎంపీపీ మచ్చా లక్ష్మీ, సర్పంచ్ గుగులోత్ క్రాంతి, ఎంపీటీసీ రాంబాబు, జన విజ్ఞాన వేదిక నాయకులు అందే సత్యం, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు ఇరుకు నాగేశ్వర్రావు, వేల్పుల భద్రయ్య, కళ్యాణ్, మందరపు వెంకయ్య, పద్మ, మేడ నారాయణ, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బట్టు రాజు, కార్యదర్శి మెట్టేల సతీష్ పాల్గొన్నారు.

## సికిల్సెల్ (హెచ్బీఎస్) వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీకు చెందిన రాము, రమాదేవీ దంపతుల కుమారుడు సికిల్సెల్ (హెబీఎస్) వ్యాధితో బాధపడుతున్నాడు. గత కొద్ది నెలల నుండి దాతల సహాయంతో రక్తమార్పిడి చేస్తున్నారు. కాగా ఈ నెలలో వ్యాధిచికిత్స నిమిత్తం రక్తమార్పిడికి సరిపడా డబ్బులు లేకపోవడంతో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ను ఆశ్రయించారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు పూజాలక్ష్మి విషయం తెలుసుకుని ఫౌండేషన్ అధ్యక్షురాలు వేముల భారతి ఆదేశాల మేరకు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రాము, రమాదేవీ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో దిశాప్రొటెక్షన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పూజాల లక్ష్మీ, జిల్లా సెక్రటరి నాగుల కుసుమ, నియోజకవర్గం సెక్రటరి వై.దివ్యలు ఉన్నారు.

## నులి పురుగుల నివారణ శిబిరం

**రఘునాథపాలెం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**



జాతీయ బోదకాలు నులిపురుగుల నట్టల నివారణ సామూహిక వ్యాధి నిర్ధారణ శిబిరం గురువారం వివిధ ప్రాంతాలలో నిర్వహించారు. మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలందరిచేత మాత్రలు మింగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు ఆయా కేంద్రాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇంటింటా సందర్శనలో భాగంగా సామూహిక డిఈసి, అల్బెండజోల్ మాత్రలు పంపిణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను చైతన్యపరిచారు. వయసు నిర్ధారణ బట్టి మరోవైపు కరోనాకు ముందస్తుగా కూడా మాత్రలను అందించారు. ఈ నెల 20,21,22 తేదీలలో స్పెషల్ డ్రైవ్ కార్యమ్రాన్ని పురస్కరించుకొని ఈ మాత్రల పంపిణీ విజయవంతానికి కృషి చేద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిణి ఎ.స్రవంతి విజ్ఞప్తి చేశారు.




# ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

**ప్రభాతవార్త,ఖమ్మం అక్టోబర్ 20:**

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం నగరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎస్ఆర్‌హోమ్స్,42వ డివిజన్‌లోని నిజాంపేట, 57వ డివిజన్ వికలాంగుల కాలనీ, 58వ డివిజన్ వివేకానంద్ నగర్, 49వ డివిజన్ ముత్యాలమ్మగుడి సెంటర్, ఇందిరానగర్ మైసమ్మ తల్లి గుడి ఏరియా, గోపాలపురం తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. ఆర్థిక సాయాలను అందజేశారు. అదే విధంగా వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు వ్యక్తులను పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య



పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆపదలో అండగా శీనన్న ఉన్నాడనే భరోసాను బాధిత కుటుంబాల్లో కల్పించారు.



## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**వైద్య విభాగం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

వినోభావ నవోదయ కాలనీలో మాతృభూమి సేవా సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. అర్బన్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీ వద్ద వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మంలోని ప్రశాంతి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రశాంతి హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కేసోజు భరత్‌బాబు ప్రారంభించి రోగులను పరీక్షించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన శిబిరంలో సుమారు 200 మందికి వివిధ రకాల వ్యాధుల కింద పరీక్షలు జరిపి వారందరికి మందులను ఉచితంగా అందజేశారు. కాలనీ చుట్టు పక్కల నుండి పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు శిబిరంలో వారికి సంబంధించిన వ్యాధులను నిర్ధారించుకొని వైద్యుల సూచనలు, సలహాలు పాటించారు. మాతృభూమి సేవా సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్ రోగులకు అవసరమగు షామియానాలను ఏర్పాటు చేసి నిర్వహించారు. శిబిరానికి సహరించిన వాసవి మహిళ స్వచ్ఛంద సేవ సంస్థ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ స్నిగ్ధ, ప్రశాంతి హాస్పిటల్ బృందం, మాతృభూమి సేవా సొసైటీ నిర్వాహకులు పుష్ప, జ్యోతిరెడ్డి, నవ్య, రాంబాబు, సన, వినోద పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి



**-ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు**

**కార్పొరేషన్,అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 4 ప్రకారం నెలకు జీతం రూ.15,600గా అమలు చేయాలని, గ్రామ పంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 13న ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెంలో ఏఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం స్థానిక బైపాస్ రోడ్డు నందు గల గిరిప్రసాద్ భవన్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శింగు నర్సింహారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వలె వేతనాలను గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా పెంచి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఇంచార్జ్ మందా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య, నాయకులు గుగులోత్ రాందాస్, బానోత్ మంగిలాల్, మేళ్ళచెరువు రాజగోపాల్, పెనుగూరి సీతారాములు, అర్వపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార దుండగులను కఠినంగా శిక్షించాలి



**ప్రభాతవార్త,అక్టోబర్ 20 ఖమ్మం:**

2002లో జరిగిన గోద్రా ఘటనను ఆసరాగా చేసుకొని ముస్లి, మైనార్టీల కుటుంబాలపై అంతులేని హింసకు పూనుకున్నారని, అప్పుడు దాడికి గురైన ఈ బిల్ కిస్ భానోపై అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఎల్ఐసి కార్యాలయం,ఆర్డీవో కార్యాయం మీదుగా మయూరి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ శిరోమణి మాట్లాడుతూ బిల్ కిస్ భాను మహిళపై అత్యాచారం చేసిన దుండగులను శిక్షించవలసిన పాలకులు ఆగస్టు 15న బెయిల్‌పై విడుదల చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. బీజేపీ పాలనలో 8 సంవత్స రాల సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేస్తే బీజేపీ, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి శక్తులు బహిరంగంగా నిందితులను బలపరుస్తూ ర్యాలీలు చేయడం సభ్య సమాజం తలదించుకునే విధంగాఉందని వారన్నారు. ఈ ప్రదర్శనలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు జి. లలిత, ఉపాధ్యక్షులు ఆవుల మంగతాయి,జిల్లా సహాయ కార్యదర్శి టి.ఝాన్సీ, నాయకులు అనసూర్య, చైతన్య,వసుమతి పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఓదార్పు

**- రూ.1 లక్షా 89వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నల్లమల**

**ఖమ్మం, అక్టోబర్20 ప్రభాతవార్త:**

సీఎంఆర్‌పథకం ఆపదలో ఉన్న పేదలకు ఎంతో ఆర్థిక ఓదార్పు నిస్తుందని రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నలుగురికి మంజూరైన రూ.1 లక్షా 89వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నల్లమల,క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఎంపీ నామ ప్రత్యేకించి తీసుకుంటున్న చొరవ వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు రవికుమార్, పార్టీ యూత్ విభాగం మధిర నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు వేలాద్రి నరసింహారావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

**ప్రభాతవార్త,ఖమ్మం అక్టోబర్ 20:**



ఈ నెల 28న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు బాధ్యులు మువ్వా విజయ బాబు, బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య,సూతకాని జైపాల్ తెలిపారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పీఎస్ఆర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫి పేరుతో 28 నుంచి 31 వరకు ఖమ్మంలో కబడ్డీ, కొత్తగూడెంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు మొదటి బహుమతి రూ. లక్ష, తర్వాత స్థానాల్లో నిలిచిన ఏడు జట్లకు నగదు బహుమతులు ఉంటాయని వివరించారు. అనంతరం పోటీలకు సంబంధించిన పోస్టర్,ప్రోమోలను పీఎస్ఆర్ ట్రస్టు బాధ్యులు ఆవిష్కరించారు. ఈ టోర్నిలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## బోద నివారణ మాత్రల పంపిణీ

**ప్రభాతవార్త,అక్టోబర్ 20 ఖమ్మం:**

జాతీయ పైలేరియా (బోద) నివారణ వారోత్సవాల సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో సామూహిక బోద నివారణ మాత్రలను కార్పొరేటర్ షేక్ మక్బూల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం అల్బెండజోల్ మాత్రలు మింగుతూ రోగ కారక దోమలను అరికడదామన్నారు.పైలేరియా వ్యాధి మనిషి శరీర భాగాలు చేయి, కాలు, రొమ్ముమ, పురుషాంగం వంటి వాటిపై వస్తుందన్నారు.

## త్రివేణి పాఠశాలలో దివ్వెల పోటీలు

**విద్యావిభాగం ఖమ్మం, అక్టోబర్ 20ప్రభాతవార్త:**

త్రివేణి పాఠశాలలో దీపావళి సందర్భంగా దివ్వెల తయారీ పోటీలను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు నిర్వహించామని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటికి దీపం ఇల్లాలు అని, దీపం అనేది జ్ఞానానికి సంకేతం అని చిన్న దీపమైనా చీకటిని తరిమేస్తుందని తెలియజెప్పారు. ఈ పోటీలలో తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి వివిధ రకాల దీపాలతో పోటాపోటీగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతి



ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి-కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళికృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, అకా డమిక్ ఇంచార్జ ముస్తఫా, ఐఐటి అకాడమిక్ ఇంచార్జ అశోక్, ట్రాన్స్‌పోర్ట ఇం చార్జ సందీప్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**- కంటికిరెప్పలా కార్యకర్తలను కాపాడుతా**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**




*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*
ప్రతిఒక్క టీఆర్ఎస్‌పార్టీ కార్యర్త పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూర్గంపాడు మండల టీఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు టీఆర్ఎస్‌పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. ప్రతిఒక్క కార్యకర్తను పార్టీ కంటికి రెప్పలా కాపాడుతుందని, టీఆర్ఎస్‌పార్టీ జెండానే కార్యకర్తలకు శ్రీరామరక్ష అన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. పార్టీకోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మణుగూరు, బూర్గంపాడు మండలాల జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, కామిరెడ్డి శ్రీలత, పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బిక్కసాని శ్రీనివాసరావు, మేడా లక్ష్మీనారాయణరెడ్డి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, పొడియం నరేందర్‌కుమార్, శ్రీనివాసరావు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ పాసుబుక్స్ పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా కాంట్రాక్టు కార్మికులకు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ అడిషనల్ కమిషనర్ కనకమ్మ, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఏరియా అధికారులు రజాక్‌పాషా, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, ప్రవీణ్, సింగు శ్రీనివాసరావు, మదార్‌సాహెబ్, అవినాష్, సీఎంపీఎఫ్ సిబ్బంది బి.సీతారామ్, మురళీకృష్ణ, నరహరి, మధు, టీబీజీకేఎస్ నాయకులు కోటా శ్రీనివాసరావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పీఎఫ్ అడిషనల్ కమిషనర్ కనకమ్మకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కాంట్రాక్టు కార్మికులు గురువారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు సీఎంపీఎఫ్ కొత్తగూడెం రీజియన్ సీఎంపీఎఫ్ అడిషనల్ కమిషనర్ ఎం.కనకమ్మను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఎస్డీ.నాసర్‌పాషా, మంగీలాల్, నర్సింహారావు, రామ్‌అవతార్, సుధాకర్, హతీరామ్, బీమ్‌రాజ్, సీఎంపీఎఫ్ సిబ్బంది బి.సీతారామ్. నరహరి పాల్గొన్నారు.

## వేణురెస్టారెంట్ అధినేత లక్కం లక్ష్మీనారాయణకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*



మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ అధినేత లక్కం లక్ష్మీనారాయణ గోదావరి వరదల సందర్భంగా పునరావాస కేంద్రాల వద్ద బాదితులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు తయారుచేసి అందజేసినందుకు గురువారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ కె.నాగరాజు, ఆర్ఐలు శ్రీనివాసరావు, లీలావతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కేంద్రప్రభుత్వ రైతుసంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*



ప్రతి ఒక్క రైతు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణ భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో కిసాన్‌మోర్చా ముఖ్యనాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిరైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని అధికదిగుబడి సాధించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా రైతులందరికీ పెట్టుబడి సాయంగా రూ.2వేలు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిఒక్క రైతు సఫల్‌భీమా యోజన ద్వారా లబ్ధిపొందాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు, పున్నం భిక్షపతి, లింగంపల్లి రమేష్, కుంజా రామకృష్ణ, పాటి చంద్రశేఖర్, కైకు వెంకటరామిరెడ్డి, గుణదల శ్రీనివాస్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కోలిండియా పోటీల్లో విజయ పతాకం ఎగురవేయాలి

**- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం ఎండీ.రజాక్‌పాషా**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*



కోలిండియా క్రీడాపోటీల్లో సింగరేణి విజయపతాకం ఎగురవేయాలని మణుగూరు ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం ఎండీ.రజాక్‌పాషా అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సంస్థ యాజమాన్యం సింగరేణి క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడానైపుణ్యం ప్రదర్శించి ఉద్యోగులు కోలిండియా పోటీల్లో ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, గౌరవ అధ్యక్షులు వి.రామేశ్వరరావు, జాన్‌వెస్లీ, టీబీజీకేఎస్ నాయకులు వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టేట్స్ ఆఫీసర్ ఉషశ్రీకి ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నందు సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్‌గా పనిచేసిన కె.ఉషశ్రీ కొత్తగూడెం ఏరియా కార్పోరేట్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా గురువారం మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్ఐలు శ్రీనివాసరావు, లీలావతి, పాల్గొన్నారు.

## పక్షవాత బాధితుడికి లయన్స్ క్లబ్ ఆర్థికసాయం

*అశ్వాపురం,అక్టోబం20,ప్రభాతవార్త.*




మండల పరిధిలోని మొండికుంటలో పక్షవాతంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన దండి లింగయ్యకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో 5వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు మాట్లాడుతూ హాస్పిటల్‌కు సంబంధించిన సహాయం లయన్స్‌క్లబ్ ఆప్ ఇంటర్‌నేషనల్ ద్వారా అందజేస్తామని తెలిఎపిల్లారిశెట్టి ారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మంతెన రత్నాకర్,కమటం నరేష్,చార్టర్డ్ ప్రెసిడెంట్ గాదె కేశవరెడ్డి,సభ్యులు సజ్జ శ్రీను,పర్వత నరేష్,సింగం శ్రీధర్ పాల్గొన్నారు.

## పోడు సర్వేను పరిశీలించిన ఎంపీపీ కారం విజయకుమారి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20:*
మండలంలోని కూనవరం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పోడుభూముల సర్వేను గురువారం మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పోడుభూముల సర్వే నిర్వహిస్తుందన్నారు. పోడుసాగుదారులందరు సమన్వయంతో అధికారయంత్రాంగానికి సహకరించాలన్నారు. గిరిజన సంఘం నాయకులు సకిని బాబూరావు, సెక్రెటరీ సంధ్య, బీట్‌ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలెండర్ పై కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఉపసంహరించుకోవాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: వంట గ్యాస్ సిలెండర్లై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నిబంధనలను ఉపసంహరించుకోవాలని పీఓడబ్ల్యు, పీవైఎల్, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బోయితండా, లక్ష్మీనారాయణతండాలో గ్యాస్ సిలెండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పవోడబ్లూ రాష్ట్ర నాయకురాలు బానోతు కౌసల్య అధ్యక్షతన పీవైఎల్ రాష్ట్ర నాయకురాలు యదలపల్లి సావిత్రి, పీవైఎల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ కోటేశ్, మాట్లాడారు. నేడు దేశంలోని ప్రతి వస్తువుకు జీఎస్టీ విధిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు వంటగ్యాస్‌పైనా ప్రభావం చూపించడంతో మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక్కో కుటుంబానికి కేవలం మూడు సిలెండర్లు సరిపోతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొనడం అదనంగా కావాలనుకునే వారు రూ.1700 చెల్లించి తీసుకోవాలనడం వల్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలెండర్లపై తీసుకొస్తున్న కొత్త నిబందనలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, భాస్కర్, బాలు, కృష్ణ, సురేశ్, మనోహర్, బద్య, గుగులతో బబ్రు, అచ్చాలి, ధరావత్ హరిలాల్ పాల్గొన్నారు.

## బేతంపూడిలో వైద్య కిట్లు పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : టేకులపల్లి మండలం బేతంపూడిలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఉచితంగా రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులకు చికిత్సలో భాగంగా ప్రత్యేకంగా తయారీ చేసిన మందుల కిట్లును గురువారం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్య తెలంగాణ కోసం అనేక ఆరోగ్య కార్యక్రమాలను దేశంలోనే లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగా రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేకంగా తయారీ చేసిన కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చక్కటి పౌష్టికాహారం వత్తిడి లేని జీవన శైలితో అనేక రోగాలను దరిచేరకుండా చేయవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని తెలిపారు. యుక్త వయస్సు బాలికల్లో, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్సల అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, సర్పంచులు యదళ్లపల్లి బాబు, బోడ నిరోషా, కోరం ఉమా, వైద్యాధికారి డాక్టర్ విరుగు నరేష్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి తార, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, పారామెడికల్ ఆఫీసర్ గన్యా, సూపర్‌వైజర్లు గుజ్జ విజయ, వీసం శకుంతల, అంగన్వాడీ సూపర్వైజర్లు లక్ష్మి, అనురాధ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకులో నగదును మాయం చేసింది

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త: గత ఐదు సంవత్సరాల క్రితం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వీరారం తండాకు చెందిన బానోత్ బిక్కు అనే కార్మికుడు మృతి చెందగా అతని పేరు మీద కార్మిక శాఖ ద్వారా ఒక లక్ష ముప్పై వేలు మంజూరు కావడంతో ఆ డబ్బులను డ్రా చేయడం కోసం అదే తండాకు చెందిన మెప్మా (వెలుగు)లో సిఏగా పనిచేస్తున్న మాలోత్ పార్వతి అనే వ్యక్తి బిక్కు భార్య బానోత్ శాంతిని గత కొన్ని రోజుల క్రితం బ్యాంకుకు తీసుకెళ్లి సంతకాలు చేయించుకొని లక్ష రూపాయలలో యాభై వేలు తన ఖాతాలోకి మళ్ళించి మిగతా యాభై వేలు డ్రా చేయడం జరిగిందని, ఈ విషయాన్ని శాంతి అల్లుడు బ్యాంకు ఖాతా సమాచారాన్ని సేకరించగా లక్ష రూపాయలు విడుదల చేసినట్లు తెలడంతో గురువారం బాధితురాలు బానోత్ శాంతి కుటుంబ సభ్యులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఏ పార్వతిపై ఫిర్యాదు చేసి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

## నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### - వేడుకలకు సిద్ధమైన పోలీసు యంత్రాంగం

మహబూబాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త: ప్రజల రక్షణ కోసం అనునిత్యం పాటుపడుతూ ప్రాణాలను కోల్పోయిన అమర వీరులను స్మరించుకుంటూ నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు స్మారక స్థూపాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంకతో పాటు, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఇతర అధికారులు హాజరు కానున్నారని ఎస్పీ కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన వెలువడింది.

## పీడీఎస్‌యూ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు మండలం ముకుందాపురంలో జరిగిన పీడీఎస్‌యూ 22వ మహాసభలో ఇల్లెందు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.సాంబ తెలిపారు. ఈ మేరకు గురువారం నూతన కార్యవర్గంను ప్రకటించారు. అధ్యక్షురాలిగా ఉష, ప్రధాన హరిలాల్, కోశాధికారిగా ప్రభాకర్, సభ్యులుగా సింధూ, నాగేశ్వరి, కిరణ్, పార్థులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని హాస్టల్, పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

## పలుకుటుంబాలను పరామర్శించిన జెడ్పీచైర్మన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ కౌన్సిలర్ ఆంథోని, కోటా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కలిసి జిల్లా జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌ బుధవారం పరామర్శించారు. మృతిచెందిన వారి చిత్రపటాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలపడంతో పాటు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమల్‌కోరి, మండల రాము, మూతి కృష్ణ, మడుగు సాంబమూర్తి, కాకటి భార్గవ్, రమేశ్, బొల్లి రాజు, సాయి, మూనరగాని నాని తదితరులు పాల్గొన్నారు.

## బోద వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



కామేపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త : బోద వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం పేర్కొన్నారు. బోద వ్యాధి నివారణ మాత్రలను స్వయంగా సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, సెక్రటరీ బి రవికుమార్‌లు స్వయంగా మాత్రలు వేసుకొని పంపిణీ ప్రారంభించారు. వైద్య సిబ్బందితో కలిసి గ్రామస్తులకు మాత్రలను పంపిణీ చేశారు. బోద వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దే దుకు అందరూ తప్పకుండా మాత్రలను వేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.




## సీహెచ్‌పీలో వార్షిక భద్రత పక్షోత్సవాలు



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సీహెచ్‌పీలో 53వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని గురువారం తనిఖీ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్, జీఎం (ఇఅండ్ఎం) సీహెచ్ బసివిరెడ్డి మాట్లాడుతూ భద్రత సూత్రాలను ఎల్లప్పుడు పాటిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. అదేవిధంగా భద్రత పక్షోత్సవాల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, లోడింగ్, డంపింగ్ ప్రదేశాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, సీహెచ్‌పీ ఇంజనీర్ క్రిస్టఫర్, తనిఖీ బృంద సభ్యులు సీహెచ్ గబిరెల్ రాజు, ఎం.ఉమాశంకర్, టి.పోశమల్లు, గిరి రాజేశ్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎం ఎం.పాలేమురాజు మట్లాడారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న అర్హత కలిగిన ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులందరికీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఫెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీం ద్వారా 629 మంది ఉద్యోగులకు సుమారుగా రూ.76,500 వరకు ఈనెల 21వ తేదీన వారివారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. తద్వారా ఇల్లెందు ఏరియా ఉద్యోగులందరికీ కలిపి సుమారుగా రూ.4,70,83,423 సింగరేణి సంస్థ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలను జీఎం పాలేమురాజు తెలిపారు.

## తడిపొడి చెత్తను వేరుచేద్దాం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రతి ఇంటి వారు ఇంట్లోని తడిపొడి చెత్తను ఇంట్లోనే వేరు చేసి చెత్తను సేకరించే వాహనాల్లో వేయాలని అందుకు ప్రజలు సహకరించాలని 14వ వార్డు కౌన్సిలర్ సంద బిందు అన్నారు. గురువారం వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి పురపాలకానికి సహకరించాలని ఫలితంగా పట్టణం పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాలు ఆరోగ్యకరంగా ఉంటాయని అన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేయకుండా ఇవ్వడం వల్ల చెత్తను సేకరించుందుకు వచ్చే సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని ఫలితంగా వారి ఆరోగ్యాలే ఆనందదాయకంగా మారుతాయని స్పష్టం చేశారు. స్వయంగా ఇళ్లలోనే సేంద్రియ ఎరువులను తయారు ఈ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, అంజద్, మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు.

## రైతులను నట్టేటా ముంచిన ముఖ్యమంత్రి కేసీఆర్



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పాలెం రవీందర్ రెడ్డి అధ్యక్షతన కిసాన్ మోర్చా సమావేశం నిర్వాహించారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అక్టోబర్ 15వ తారీఖు నుండి ప్రధాన మంత్రి కిసాన్ సామాన్ నిధి 12వ విడత దేశవ్యాప్తంగా రైతుల ఖాతాలో 16వేల కోట్లు జమ చేశారు. దీపావళి ముందు రైతుల ఖాతాలో రూ.2000 జమ చేయడం రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరు రమేష్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమాని అమలు చేస్తుంటే తెలంగాణలో మన కేసీఆర్ మాత్రం ఆసలు భీమాని రైతులకు అందకుండా చేసి రైతులను కేసీఆర్ నట్టేట ముంచిండు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజ్జం శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు కైపు వెంకట్రాంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలునాయక్, శ్రీణివాస్ గౌడ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్య కా స మండల నూతన కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :





బూర్గంపహాడ్ మండల పరిధిలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నికలు గురువారం ఆ సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిర్వహించారు. నూతన కమిటీ మండల అధ్యక్షురాలిగా ఎస్కే అబీదా, ప్రధాన కార్యదర్శిగా భయ్యా రాములను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా అబీధా, రాము మాట్లాడుతూ .. పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవినీతి బాగోతాలు, రైతులను మోసం చేస్తున్న విధానంగా రైతులకు వివరించి, వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రభుత్వ ఆగడాలను ఎండగడతామని అన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ గెజిటెడ్ అధికారుల భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగింది. సమావేశం అనంతరం జిల్లాకు సంబంధించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షుడిగా వెంకటపుల్లయ్య, కార్యదర్శిగా విజయ్‌కుమార్‌లతో పాటు



కోశాధికారిగా కష్టాల వెంకటేశ్వర్లు డిప్యూటీ తహసిల్దార్ (సివిల్‌సప్లై) భద్రాచలం వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా గెజిటెడ్ అధికారుల సమస్యలపై ఎనలేని పోరాటం చేస్తూ సమస్య పరిష్కార దిశగా పనిచేస్తున్న ప్రతిభ కలిగిన కమిటీని ఎన్నుకోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా గెజిటెడ్ అధికారులు అబినందనలను వ్యక్తం చేశారు. అనంతరం కోశాధికారి కష్టాల వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించారు.

## అశ్వారావుపేట ఎస్ఐగా రాజేష్ కుమార్

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ఎస్ఐగా బి రాజేష్ కుమార్ నియామకం కాబడ్డారు. స్థానికంగా ఎస్ఐగా పనిచేస్తున్న చల్లా అరుణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొత్తగూడెం కార్యాలయానికి అటాచ్‌మెంట్ కాగా ఆమె స్థానంలో కొత్తగూడెం డిఎస్‌బి కార్యాలయంలో పనిచేస్తున్న రాజేష్ కుమార్‌ను నియామకం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు.

## ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

ఆన్‌లైన్ ద్వారా వ్యాసరచన పోటీలలో జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరుల పాత్ర, సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు మరియు పోలీస్ పాత్ర అనే అంశాలపై ఆన్‌లైన్ ద్వారా సబ్మిట్ చేయాలని కోరారు.

## వృద్దాశ్రమంలో అమృతవల్లి శతజయంతి వేడుకలు



అశ్వాపురం,అక్టోబం20,ప్రభాతవార్త.

మణుగూరు లయన్స్ క్లబ్‌వ్యవస్థాపక అధ్యక్షుడు పిల్లారిశెట్టి హరిబాబు-భానుమతి దంపతుల అత్త మాదిరెడ్డి అమృతవల్లి శతజయంతిని గురువారం జగ్గారంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్దాశ్రమంలో ఘనంగా నిర్వహించారు సీఐ శ్రీనివాస్ ఆశ్రమంలోని వృద్దులకు నూతనవస్త్రాలు,పాలు,పండ్లు అందింపజేశారు. అమృతవల్లి శతజయంతి వేడుకలను వృద్దాశ్రమంలో జరుపుకోవడం సంతోషదాయకమని,ఆశ్రమం నిర్వహిస్తున్న షెహనాజ్ బేగంను అభినందించారు.అంతాకలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎం నాగేశ్వం రావు, గాజుల పూర్ణచందర్‌రావు,కృష్ణమోహన్,ఆంగ్ల ఉపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్,మనోజ్,కొండల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పోడుసాగుదారులకు పట్టాలు



పినపాక ప్రభాతవార్త:

పోడు సాగు చేసుకొనే పొడుదారులకు హక్కు పట్టాలను ప్రభుత్వం అందజేస్తుందనిఎంపీపీ గుమ్మడి గాంధి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి అన్నారు. కృష్ణాపురం గ్రామంలో పోడు భూముల సర్వే ప్రక్రియలో గురువారం పాల్గొని మాట్లాడుతూ ఎంతో కాలంగా పోడు భూములు సాగు చేసుకుంటు భూమిపై హక్కులు లేకుండా సమస్యలు ఎదుర్కొంటున్నా పోడు రైతుల సమస్యలను తెలంగాణ ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారని, పోడుభూములకు పట్టాలు మంజూరు చేయాలని, పోడు సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని కోరగా సీఎం కేసీఆర్ స్పందించారు అని, వెంటనే సర్వే నిర్వహించి అర్హులైన పోడు భూమి రైతులకు పట్టాలు ఇప్పించేలా కృషి చేశారని అన్నారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషితోనే రాష్ట్ర వ్యాప్తంగా పోడుభూములకు సర్వే నిర్వహిస్తున్నాం అన్నారు. పోడు రైతులకు రైతుబంధు పథకం అమలు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మచైర్మన్ పొనుగోటి భధ్రయ్య, సొసైటీ చైర్మన్ రవివర్మ, రైతు సమితి అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరెడ్డి, ముఖ్య నాయకులు దాట్ల వాసుబాబు, బత్తుల వెంకటరెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, ఎంపీటీసీలు కాయం శేఖర్, పోలిశెట్టి హరీష్, సర్పంచ్‌లు సుతారి సుశీల, మొగిలిపల్లి నర్సింహారావు, సొసైటీ డైరెక్టర్ పూనెం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలో ప్రహరీ ఏర్పాటుకు భూమిపూజ



అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నందిపాడు ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణంకు గాను గురువారం భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆయన పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మద్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ, ఎఇ, పాఠశాల హెచ్‌ఎం, గ్రామ సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు సర్వేపై బండారుగుంపులో అవగాహన



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

అశ్వారావుపేట పోలీస్, రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో పోడు భూముల సర్వేపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బండారుగుంపు గ్రామంలో పోడు సాగుదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించి వివరించారు. పోడు భూముల సర్వే జరుగుతున్న క్రమంలో ప్రతీ ఒక్కరూ అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ బాలకృష్ణ, ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, అటవీ రేంజ ఆఫీసర్ వెంకటలక్ష్మి, డిప్యూటి తహశీల్దార్, ఆర్ఐ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి సభ్యుల ఏకగ్రీవ తీర్మానం



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మేజర్ పంచాయతీ పాలకవర్గ సమావేశం గురువారం జరిగింది. స్థానిక సర్పంచ్ అట్టం రమ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అశ్వారావుపేట, పేరాయిగూడెం గ్రామ పంచాయతీలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు పరిశీలిస్తున్న నేపథ్యంలో పాలకవర్గ సమావేశంలో చర్చించారు. ఈ నేపథ్యంలో సభ్యులు మున్సిపాలీటీగా 232 ప్రకారం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమలదేవి, ఇఓ హరికృష్ణ, ఉప సర్పంచ్ కేదర్‌నాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సమస్యలపై పూర్తిస్థాయిలో సమీక్ష

**కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 20**

జిల్లాలో యాదవులు ఎదుర్కోరటున్న పలు సమస్యలపై పూర్తిస్తాయిలో సమీక్ష నిర్వహించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కారేపల్లిలో గురువారం యాదవ మహాసభ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గొర్రెలపెంపకందారులు ఎదుర్కోంటున్న ప్రదాన సమస్యల్లో నగదు బదిలీ పంపిణీ కార్యక్రమంతో పాటు ఇతర అంశాలను సవివరంగా చర్చించనున్నట్లు చెప్పారు ఈ నెల 23న ఆదివారం బైపాస్‌రోడ్‌లోగల రామకృష్ణ



ఫంక్షన్‌హాల్‌లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. గొర్రెల మార్కెట్ యార్డు నిర్మాణం, గొర్రెల పెంపకందారుల సంఘ అభివృద్ధిపై చర్చించనున్నటుల పేర్కోన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలలో పదవులు సాధించిన యాదవ ప్రముఖులకు సన్మానం కార్యక్రమం జరుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి కృష్ణయాదవ్, ప్రొఫెసర్ సింహాద్రి యాదవ్ పాల్గొంటున్నారని చెప్పారు మండలం నుండి యాదవ సోదరులు బారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ అయిలయ్య,జాలె సాంబ, కేతుమల్లశ్రీను, పాలిక ముత్తయ్య, పాల వెంకటేశ్వర్లు, ఎర్రనాగి యాకయ్య, పాలిక రమేష్, జంగా వెంకటేశ్వర్లు, ఇమ్మడి సీత, మారబోయిన రాము, పాలిక కోటేశ్వరరావు, మేకల కుమార్, ఉపేందర్, ఎనిక రవి, తోకల సాయి, కనకపూడి రాజయ్య, రాబోతు రమేష్ పాల్గొన్నారు.




## ఐఎన్‌టియుసి జాతీయ కార్యవర్గ సభ్యులుగా శ్రీరాములు నాయక్

**కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 20**



సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్‌లో పనిచేస్తున్న దారావత్ శ్రీరాములు నాయక్ ఐఎన్‌టియుసి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపికచేస్తూ సంఘ నాయకులు సంజీవరెడ్డి ఆదేశాలు జారీచేసారు. మాదారం మైన్స్‌లో ఐఎన్‌టియుసి కార్యదర్శిగా, ఖమ్మం జిల్లా ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులుగా పనిచేసిన శ్రీరాములు నాయక్‌ను ఉమ్మడి రాష్ట్రాల జాతీయకౌని ్సల్ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సకాలంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిషా ్కరానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు యాజమాన్యం ద్వారా సమకూరే బెనిఫిట్స్‌ను ఇప్పించే క్రమంలో పాటుపడతానని చెప్పారు. తనకు పలు సలహాలు, సూచనలు చేస్తూ ఈ స్థాయికి తీసుకెళ్లిన ఎస్‌కె జలీల్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. విశాఖ స్టీలు ప్లాంటును ప్రవేటు వ్యక్తులకు అప్పగించే క్రమంలో తమ సంఘం పూర్తిగా కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. నవంబర్ 2న రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా మాదారం మైన్స్ నుండి కార్మికులు, సంఘీభావం తెలపటంతోపాటు వినతిపత్రాన్ని అందచేస్తామన్నారు. స్టీలు ప్లాంటును ప్రవేటు వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వ రంగ సంస్తగా ఉండాలని సొంత మైనింగ్ ఇవ్వాలని ఐఎన్‌టియుసి డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు

# సిసి రహదారి పనులకు శంకుస్థాపన

## -సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు

**కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 20**

మాదారంలో సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేయనున్న సిసి రహదారి పనులకు విశాఖ స్టీలు ప్లాంటు జనరల్ మేనేజర్ (మైన్స్) వై కె గార్ ్గ గురువారం శంకుస్తాపన చేసారు. మాదారంలో రూ. 20లక్షల వ్యయంతో సిసి రహదారి నిర్మాణాలు పూర్తిచేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో డోలమైట్ మైన్ దా ్వరా సిఎస్ఆర్ నిధులతో పూర్తిచేయనున్నట్లు తెలిపారు. మాదారం పంచాయతీ పరిధిలోగల గోవిందు తండాలో ప్రాధమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు పూర్తయినట్లు చెప్పారు. పంచాయతీలో పర్యావరణ కాలుష్యం నియంత్రించే క్రమంలో హరితహారం కింద తమ వంతు పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డోలమైట్ మైన్ జనరల్ మేనేజర్ అండ్ ఇంచార్జి డి



శివకుమార్, మైన్స్ అధికారి చిట్టిరాజు,సీనియర్ మేనేజర్ సివిల్ వి వి నారాయణరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు, సంఘ నాయకులు కొలి ్ల వీరయ్య, అజ్మీరవీరునాయక్,గుంపెనపల్లి నరసింహారావు, గుర్రం వెంకన్న, కోయల శ్రీనివాస్, మాదారం ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, వడ్డే వెంకటేశ్వర్లు, గుర్రం నరసయ్య, పూజారి సురేష్‌శర్మ పాల్గొన్నారు.

# కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ సొమ్ము వెంటనే చెల్లించాలి

**వైరా,అక్టోబర్20,ప్రభాతవార్త:**

వైరా పురపాలక సంఘం కార్మికులకు నేటిరి ఏరియర్స్ చెల్లించకుండా కాలయాపన చేయడం సరైప పద్దతి కాదని, వారికి రావాల్సి న ఏరియర్స్ సొమ్ము వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపాల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సి ంగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, మండల కారనయదర్శి గారపాటి అవోక్ తీవ్రంగా విమర్శించారు. గురువారం వైరా పురపాలక సంఘం ఎదుట ఏఐటియుసి మున్సిపాల్ కార్మిక సంఘం ఆధ్వరనయంలో ఆందోళన చేపట్టిన అనంతరం ఇంచార్జి కమీషనర్ అనితకు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపాల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోరినసంగ్ కార్మికులకు 11వ పిఆర్‌సి వర్తింపజేసూనత జీవో నెంబర్.4ను మున్సిపాల్ కార్మికులకు వర్తింపజేసి జీతాలు పెంచి చెల్లించాలని, 11వ పిఆర్‌సి విడుదలైన నాటి నుండి కార్మికులకు ఏరియర్స్ రూపంలో పొందుతున్న జీతంతో కలిపి చెల్లించాలని అన్నారు. కార్మికులకు పెండింగ్ ఏరియర్స్, ఈఎస్ఐ, పట్టణ ప్రగతి క్రింద పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలు



వెంటనే చెల్లించాలని, లేదంటే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపాల్ కార్మిక సంఘం నాయకులు రాయపూడి శ్రీనివాస్, బోళ్ల శ్రీను, పిడియాల లక్ష్మయ్య, దాసరి నాగేష్, గొల్లమందల కృష్ణ, వెంకటమ్మ, రమణ, నర్సయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు నివారణ మందుల పంపిణీ



**కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 20**

సింగరేణి మండలంలో గురువారం అన్ని గ్రామ పంచాయతీలలో బోదకాలు నివారణకు సంబందించి మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 21,22 తేదీలలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొనసాగుతుందని మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు తెలిపారు. సింగరేణి ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో పల్లెదవాఖానా వైద్యాదికారులు,సూపర్వైజర్లు, ఎఎన్ఎం, ఆశలకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామాలలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిఇపి అల్బెండాజోల్‌తోపాటు ఐరన్ మాత్రలు అందించి వాటిని ఏ విధంగా వినియోగించాలో తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి మాలోతు శంకుతల, ఎంపిడివో చంద్రశేఖర్, జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైద్య సిబ్బంది డాక్టర్లు సురేష్, రేవంత్, రంజిత్, తేజస్వి, ప్రబంధ, హిమబిందు, సిహెచ్‌ఓ భద్రయ్య, సుదారాణి, సూపర్వైజర్లు సూర్యం, విజయకుమారి,పద్మ, జ్యోతి, పాల్గొన్నారు.

# వేద పాఠశాలకు కుర్చీలు వితరణ

**వైరా,అక్టోబర్20,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర ఉన్న వేద పాఠశాలకు చింతనిప్పు వెంకటయ్య, అరుణ మనువరాలు చింతనిప్పు నగేష్, శ్రీలత దంపతుల కుమార్తె చిరంజీవి, శ్రీనిత పుట్టినరోజు సందర్భంగా 22 కుర్చీలను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, జిల్లా సభ్యులు నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, సభ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, అన్నదాత



వెంకటేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ, నాళ్ల నాగేశ్వరరావు, నంబూరి విజయలక్ష్మి, చింతోజు సీత హనుమాయమ్మ, సత్యసాయి సభ్యులు, వేద పాఠశాల పండితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖర్గే విజయం పట్ల కట్ల హర్షం

**వైరా,అక్టోబర్20,ప్రభాతవార్త:**

అఖిల భారత కాంగ్రేస్ కమిటీ నూతన అధ్యక్షునిగా గెలుపొందిన రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే ఎన్నికపట్ల ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ కార్యదర్శి కట్ల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. ఖర్గే కాంగ్రేస్ పార్టీ విధేయుడని, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రేస్ పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని సేవ చేశారని, కాంగ్రేస్ పార్టీలో అత్యున్నతమైన ఏఐసిసి అధ్యక్ష పదవవి దళిత వర్గానికి చెందిన నేత విజయం సాధించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రేస్ పార్టీ అభివృద్ధి కోసం దేశంలోని నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారులు రావాలని ఆశిచించారు. రేచర్ల నాగేశ్వరరావు, పానెం భాస్కర్, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, రేచర్ల రాయుడు, గుత్తికొండ వీరబాబు, రేచర్ల పుల్లయ్య, యామాల భాస్కర్, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్, గుడిమళ్ళ రతనతయ్య, కట్ల శ్రీకాంత్, అబ్బూరి కాంతయ్య, కంభంపాటి సత్యనారాయణ, గుత్తికొండ సుదర్శన్ పాల్గొన్నారు.

## వైరాలో సంతూర్ సోప్ రిలాంచ్ వేడుకలు

**వైరా,అక్టోబర్20,ప్రభాతవార్త:**

మారుతున్న కాలానికి అనుగుణంగా సంతూర్ కంపెనీ వారు వారి యొక్క సబ్బు నాణ్యత, ప్యాకింగ్‌లో మార్పులు చేసుకుంటూ వస్తున్నారు. అదేవిధంగా ఇటీవల విప్రో కంపెనీ వారు తమ సంతూర్ సోప్‌ను రీ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైరాలో సంతూర్ సోప్ రీలాంచ్ వేడుకలు ఘనంగా నిర్వహించి సబ్బులో కొత్తగా చేర్చిన నాణ్యత వివరాలను మాయిశ్చరైజర్, టిఎఫ్ఎం వివరాలను వ్యాపారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్‌తో పాటు కంపెనీ



ప్రతినిధులు రామారావు, మల్లేష్, జిల్లా సేల్స్ బృందం పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల కనుసన్నలోనే అక్రమంగా వ్యాపారం

**-అక్రమాలకు పాల్పడిన దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి... -పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు**

మల్లూర్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త
ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఎరువుల దుకాణాల యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారని పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..వ్యవసాయ శాఖ అధికారి కనుసన్నల్లోనే కొందరు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల మెప్పుకోసం నామమాత్రంగా తనిఖీలు చేస్తూ ఎరువుల అక్రమ వ్యాపారాలకు అండగా ఉంటూ రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో కొందరూ వ్యాపారులు నిషేధిత గ్లైపోసెట్ గడ్డి మందులు, కాలం చెల్లిన



మందులు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకుండా విక్రయిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇటీవల మండలంలోని ఎరువుల దుకాణంలో గడువు తీరిన ఎరువులు, నకిలీ విత్తనాలతో రైతులను నిలువునా మోసం చేస్తున్నారని తనిఖీల్లో వెల్లడైన సంబంధిత ఎరువుల దుకాణం లైసెన్సు రద్దుచేసి పీడీ యాక్టు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. సొసైటీలో సబ్సిడీపై వస్తున్న ఎరువులను కొందరూ వ్యాపారులు డిసిఎంఎస్ కేంద్రాలకు తరలిస్తూ అడ్డగోలు ధరలకు విక్రయిస్తున్నారని, సొసైటీకి వచ్చే లక్షలాది రూపాయల కమీషన్‌లు జేబులో వేసుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. నిషేధిత మందులు, విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడ్డ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోకుండా మామూళ్లు తీసుకుని వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మండల వ్యాప్తంగా ఉన్న ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి సంబంధిత యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని, లేకుంటే వ్యవసాయ శాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# డిఎస్‌పిని కలిసిన నాయకపోడ్ సంఘం నాయకులు

కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకపోడ్ సేవా సంఘం జిల్లా కమిటీ ఇటీవల నియామకం కాగా గురువారం కాటారం డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డిని నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నాయకపోడ్ సేవా సంఘం నాయకులు డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డికి పూల బోకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకపోడ్ సేవా సంఘ నాయకులతో డిఎస్‌పి



మాట్లాడుతూ..ఈప్రాంతంలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా అసాంఘీక శక్తులతో చేతులు కలపవద్దని అన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించుకున్న పోలీసులకు సమాచారం అందించి నిర్వహించుకుంటామని సంఘ బాధ్యులు తెలిపారు. జిల్లాలోని ఆయా మండలాల్లో మండల, గ్రామ కమిటీలను నిర్వహించుకొని ఐక్యమత్యంగా ఉంటామని, శాంతియుతంగానే ర్యాలీలు నిర్వహించుకుంటామని డిఎస్‌పికి తెలిపినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు నాయకపోడ్ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, గుంటి లక్ష్మణ్, ఇనుముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న పుట్ట శైలజ

మహాముత్తారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త
మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, బోర్లగూడెం, పెగడపల్లి, తీజ్ త్ర వాల్లో టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ గురువారం మహాముత్తారం మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా లంబాడ సోదర, సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి హైటెక్ యుగంలో కూడా లంబాడా కులస్తులు అనాధిగా వస్తున్న సంస్కృతీ సాంప్రదాయాలను తూచ తప్పకుండా పాటిస్తూ ఒక వేదికగా అందరూ కలిసికట్టుగా తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం శుభప్రదాయమని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ సోమ శాంత కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, రైతుబంధు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వెల్మారెడ్డి అనిల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మండల మహిళ అధ్యక్షురాలు



లింగమల్ల రమాదేవి, బోర్లగూడెం ఎంపిటిసీ వసంత, మాజీ ఎంపిపిలు వెంకటస్వామి, రత్నం కిష్టయ్య, యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోర్లాల శ్రీనివాస్, మండల నాయకులు చిదిరాల దేవేందర్ రెడ్డి, మేడిపల్లి సతీష్, జాడీ రాజేష్, ఆవుల రాజేందర్, రావిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసిఐ నియమాలకు అనుగుణంగా పద్ధతులు అవలంబించాలి

## -అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ రమేష్

రేగొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త
అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గర్తింపు పొందాలంటే రైతులందరూ తప్పకుండా బీసిఐ(మంచి పత్తి విత్తనాలను)నియమాలకు అనుగుణంగా పద్ధతులను అమలు చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. కోటంచ గ్రామంలో గ్రా కార్యకర్త కప్పల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హజరై మాట్లాడారు. మారి స్వచ్ఛంద సేవా సంస్థ, ప్రజ్వల్ రైతు ఉత్పాదక సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి బిసిఐ(బెటర్ కాటన్ ఇనిషియేటివ్) ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న



రైతులందరూ ప్రతి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే బీసిఐ నియమ నిబంధనలకు అనుగుణంగా రైతులు పద్ధతులను అమలు చేయడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందడం జరుగుతుందని అన్నారు. ఈవిధంగా చేయడం వల్ల నేరుగా పత్తి మార్కెటింగ్ గ్రామాలలో రైతుల వద్దకు వచ్చి పత్తిని కొనుగోలు చేస్తారని వివరించారు. కావున రైతులందరూ తప్పకుండా బిసిఐ నియమ నిబంధనలకు అనుకూలంగా పద్ధతులు అవలంబించాలని సూచించారు. రైతులు వరద నీటికి భూసారం కొట్టుకపోకుండా ఉండాలంటే రైతుల యొక్క క్షేత్రాలలో చుట్టూరాంగా మొక్కలు నాటుకోవాలని సూచించారు. అలాగే అదనపు ఆదాయం సమకూర్చుకోవాలంటే పండ్ల తోటలను అంతర పంటగా సాగు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పబ్బు శ్రీనివాస్, నాయినేని రామారావు, శివాజీ, వేముల భద్రయ్య, శంకర్, గ్రామ రైతులు శంకర్, సంతోష్, భద్రయ్య, రాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఆదూరి ఆశయాలను కొనసాగించాలి



తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 20
కలకొడిమలో సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదూరి వెంకటరత్నం సంస్మరణ సభ ఆదూరి జీవరత్నం అధ్యక్షతన జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ వెంకటరత్నం సమసమాజ నిర్మాణం కోసం పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికోసం భూమి కోసం, ఇల్లు,ఇళ్ల స్థలాల కోసం తన పేదరికాన్ని జయించి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కడవరకు పోరాడిన వ్యక్తి అన్నారు. వెంకటరత్నం మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాల కోసం పనిచేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. మత తత్వ బిజెపిని నిలువరించటానికి వామపక్ష పార్టీలకుఉ తోడుగా మేదా వులు అభ్యుదయవాదులు, రైతులు, కూలీలు,పేదప్రజలు, కార్మికులు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్న ం వెంకటేశ్వర్లు, తాతా భాస్కర్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, సేలం సత్యనారాయణరెడ్డి,నల్లమోతు మోహన్‌రావు, గుంటుపల్లి వెంకటయ్య, సూరంపల్లి గోపాలరావు,దొబ్బల సురేష్, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, షేక్ నన్నే సాహెబ్, సత్తెనపల్లి నరేష్‌నాయుడు, అప్పారావు, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఫైలేరియా నివారణ మందుల పంపిణీ



తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 20
తల్లాడ మండలంలోని అన్ని గ్రామాలలో ఫైలెరియా నివారణ మందులను వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్ ఆధ్వర ్యంలో పంపిణీ చేసారు. అన్ని గ్రామాలలో 219 టీమ్‌ల ద్వారా బోధకాలు నివారణ మందులను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేసారు. మండలంలో 52250 మందికి గురువారం 40545 మందికి అనగా 77.6 శాతం మందికి ఈ మాత్రలను అందజేసారు మిగిలిన వారికి శుక్ర, శనివారాలలో పంపిణీ చేస్తారని ప్రజలంతా తప్పకుండా ఈ మందులను తీసుకుని వేసుకోవాలన్నారు. ఈ మందుల వల్ల భవిష్యత్‌లో బోదకాలు వ్యాధిన పడకుండా జాగ్రత్త పడవచ్చని చెప్పారు. ఒకసారి బోధకాలు వ్యాధికి గురి అయిత జీవితాంతం బాధ పడాల్సి వస్తుందని ప్రజలంతా ఈ మందులను నిర్లక్ష ్యం చేయకుండా వేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు డాక్టర్ శ్రీకాంత , మంగేశ్వరరావు, గోపి, అబిలాష్, పావని, స్పందన, సిహెచ్ఓ బాస్కర్, హెల్త్ సూపర్వైజర్లు రాజేశ్వరి, వసంత్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు,ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు. రెడ్డిగూడెం, ఎబినగర్, నారాయణ పురం, మల్లారం,గ్రామాలలో డబ్ల్యు హెచ్ ఓ ప్రతినిధి బృందం పర్యవేక్షించారు.

## డాన్ బోస్కో విద్యార్థుల విరాళాల సేకరణ

తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 20
మండల పరిధిలోని పినపాక డాన్ బోస్కో పాఠశాలకు చెందిన 4 నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు గుడ్డి, చెవిటి, మూగ,అనాద విద్యార్థుల విద్యకోసం ఎస్ ఆర్ ఎస్ రెసిడెన్షియల్ పాఠశాల ఫర్ బ్లైండ్ డెఫ్ అండ్ డం స్వచ్ఛంద సేవా సంస్థ పిలుపు మేరకు విరాళాలు సేకరించారు. రూ. 25వేలు రాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాదర్ వై ప్రదీపరెడ్డికి వాటిని అందజేసారు ఈ విరాళాల మొత్తాన్ని ఖమ్మం ముస్తాఫానగర్‌లోని ఎస్ఆర్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థకు అందజేస్తామని చెప్పారు. విరాళాలు సేకరించిన విద్యార్థులను, సహకరించిన వారికి హెచ్ఎం ధన్యవాదాలు తెలిపారు.

# భద్రయ్య ఆదర్శ కమ్యూనిస్టు : తమ్మినేని



**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త**

మనిషజ జీవితంలో మరణ, జననాలు సహజం. జన్మించిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదు. కానీ కొంత మంది మరణానంతరం కూడా ప్రజల గుండెల్లో ఉంటారు. వాళ్ళే నిజమైన కమ్యూనిస్టులు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు సాయుధ తెలంగాన రైతాంగ పోరాట యోధులు పప్పుల భద్రయ్య సమస్మరణ సభలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అద్యక్షతనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత నీకు పిండిప్రోలు గ్రామానికి చెందిన సాయుధ తెలంగాణ పోరాటయోధుల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మీకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ.... పప్పుల భద్రయ్య ఎంతో ఆదర్శ కమ్యూనిస్టు అని సిద్ధాంతాలకు ఆకర్షితుడై నిజాం రజాకార్ల అరాచకాలను తరిమికొట్టాలటే కమ్యూనిస్టు వల్లనే సాధ్యపడుతుందని పుచ్చలపల్లి సుందరయ్య మల్లు స్వరాజ్యం లాంటి మహనీయుల వెన్నంటి ఉండి అనునిత్యం పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తి పప్పుల భద్రయ్య అని అన్నారు. రజాకారుల నిర్బందాలకు ఎదుర్కొని జైలు జీవితం గడిపి చిత్రహింసలకు గురైనా వ్యక్తి పప్పుల భద్రయ్య అని, అలాంటి మహనీయులు భావితరాలకు ఎంతో ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య కుమారులు పప్పుల శ్రీను, పప్పుల ఉపేందర్, సీపీఎం మండల నాయకులు అంగిరేకుల నర్సయ్య, పద్మనాభల సుదఆకర్, వేగినాటి వెంకట్రావు, కొల్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, కొలిచలం స్వామి, వశిపొంగు వీరన్న, నేరుసుల వెంకటేశ్వర్లు, వెంకన్న, రేపాకుల వెంకన్న, వెంకటరామిరెడ్డి, గ్రామ నాయకులు రమణ బోయిన రవి, పప్పుల ఉపేందర్, చల్లా వెంకటేశ్వర్లు, పాంపాటి బాబు, చామకూరి నాగభూషణం, వీరస్వామి, సుందరయ్య, మంగపతి, దొండేడి సుగుణమ్మ, దొండేటి నిర్మలరావు, భార్య పప్పుల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తాం

**జిల్లా ఉపాధ్యక్షుడు సొమిడి అంజన్‌రావు**

**పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజ ఐజేయు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమిడి అంజన్‌రావు అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని లలితా కన్వేన ్షన్ హాల్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే(ఐజెయూ) డివిజన్ స్థాయి జర్నలిస్ట్‌ల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. టీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పాలకులు జర్నలిస్టుల సంక్షేమం పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఐక్యంగా ఉండి హక్కుల సాదనకై పోరాడాలని పిలుపునిచ్చారు. మేనిఫెస్టోలో జర్నలిస్టుల కోసం ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపినప్పటికి ఏ ఒక్క పథకం కూడా కార ్యరూపందాల్చడం లేదని వాపోయారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసిఆర్ హామి ఇచ్చిన విధంగా జర్నలిస్టు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, జర్నలిస్టులకు జర్నలిస్ట్ బందు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వల్లాల రమణ, జర్నలిస్ట్ యూనియన్ నేతలు, పరకాల డివిజన్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు వచ్చిన అతిథులకు పరకాల ప్రెస్ క్లబ్ తరుపు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలి

### - ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్ అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

మానవ సమాజంలో ఎవరు చేయని పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు పనికి తగిన వేతనాలు ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రసన్న రాణికి నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలలో ఇచ్చిన మాదిరిగా వేతనాలు ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రం అని చెబుతున్నప్పటికీ తెలంగాణలో కార్మిక వేతనాలపై 11వ వేతన సంఘం చేసిన సూచనలు బుట్టదాఖలు చేయడం జరిగిందని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. భాస్కర్ రెడ్డి, వెంకన్న, పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి మృతి బాధాకరం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న హన్మకొండ జిల్లా కాజీపేట ప్రాంత ఏబిఎన్ విలేఖరి చిర్రా మధుగౌడ్ మృతి చెందడంతో గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి జర్నలిస్టుల సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జర్నలిస్టుల నేతలు చిత్తనూరి శ్రీనివాస్, పరకాల రవీందర్ రెడ్డి, చిర్రాగోని ఉదయ్‌ధీర్ మాట్లాడుతూ మధుగౌడ్ అకాల మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కల్లూరి ప్రభాకర్, కట్ల రాజు, శ్రీనివాసాచారి, భిక్షపతి, చందు, చుక్కల మధు, రంగాచౌదరి, రాంప్రాద్, వర్మ, రాజు, శ్రీహరి, యాదగిరి, రాధాకృష్ణ, వెంకన్న, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, జ్ఞానేందర్, రమేష్, కర్ణాకర్, విష్ణు, యాకూబ్ పాషా, మహేష్, అశోక్, కిరణ్, రవి, రామకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌పిని కలిసిన ఇనుకొండ

**మహాముత్తారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో కాటారం డిఎస్‌పిగా గడ్డం రామ్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టగా గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ వెంకట్ రెడ్డి డిఎస్‌పి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా పలకరించి శాలువాతో సన్మానించారు.

## అథ్లెటిక్స్‌లో గిరిజన బాలికల ప్రతిభ



**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

ఈనెల 17, 18, 19న కరీంనగర్, వరంగల్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్ విభాగంలో కాటారం గిరిజన బాలికల పాఠశాల నుండి 12మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల/కళశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కాగా అథ్లెటిక్స్‌కు సంబంధించిన పలు విభాగాల్లో మొత్తం 64బహుమతులను విద్యార్థులు గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య తెలిపారు. ఈసందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య, సిబ్బంది అభినందించారు.




## దుర్గాప్రసాదు కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల



**నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

ఇటీవల గువ్వలగూడెం గ్రామంలో మృతి చెందిన శాఖమూరి దుర్గాప్రసాదు మృతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమంలో గురువారంమాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. మృతుడు శాఖమూరి దుర్గాప్రసాదు చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు దుర్గాప్రసాదు కుటుంబ సభ్యులను, మృతుడు దుర్గాప్రసాదు సోదరుడు శాఖమూరి రమేష్‌ను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, జూకూరి గోపాలరావు, వడ్తియా సెట్రాంనాయక్, మండల టిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, మంకెన వెంకటేశ్వరరావు, కొమ్మూరి నరేష్, ఎనికె జానకిరామయ్య, వాకదాని నాగేశ్వరరావు, కడియాల నరేష్, కోటేశ్వరరావు, కృష్ణయ్య, ధనమూర్తి పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్మూలన అందరి బాధ్యత



**నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

ఫైలేరియా వ్యాధి నిర్మూలన అందరి బాధ్యతగా భావించాలని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ వెల్లడించారు. ఫైలేరియా నివారణ మాత్రలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం భైరవునిపల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన ఫైలేరియా నివారణ కోసం వినియోగించే ఆల్బెండజోల్, డి.ఇ.సి మాత్రలను ఆమె పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి మణిదీప్, పిహెచ్ఎన్‌లు చావా దుర్గ, వీరన్న, హెచ్ఇవో బి.చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏఎన్ఎం స్వాతి, అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి రికార్డులు పరిశీలించిన ఎంసిహెచ్ పివో



**నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:**

నేలకొండపలి ్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం ఎంసిహెచ్ పివో డాక్టర్ సైదులు సందర్శించారు. హస్పిటల్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. హస్పిటల్ సమస్యల పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ హోదాపై పేటలో హర్షాతిరేకాలు

**తొలి ఛైర్మెన్‌గా "జూపల్లిని" కోరుతున్న రాజకీయశ్రేణులు**

**ఏకగ్రీవ తీర్మానం చేసిన మేజర్ పంచాయతి**



జూపల్లి రమేష్

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట ని మున్సిపాలిటీగా ప్రమోట్ చేసేందుకు ఓ పక్క సర్కార్ వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అన్నిపన్నులూ పెరిగిపోతాయంటూ కొందరు ఆందోళన పడుతున్నప్పటికీ..,అత్యధికుల్లో ఆనందమే కనిపిస్తున్నది. కాలంతో పాటు వచ్చే అనేక మార్పులను ఆహ్వానించాలంటూ విద్యావంతులతో పాటుగా, చాలామంది సామాన్య ప్రజలు భావిస్తున్నారు. ఇక రాజకీయ పార్టీలైతే చెప్పేపనేలేదు. అప్పుడే మున్సిపల్ ఛైర్మెన్‌లు, కౌన్సిలర్ల ఎన్నిక దాకా వెళ్ళి ఊహల్లో తేలుతున్నారు. పూర్వపు మేజర్ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల హోదా కన్నా ఇది ఎంతోకొంత ఎక్కువే కదా. మరి ఆ మాత్రం కలలు ఉండవా. ఈక్రమంలో అసలు మున్సిపాలిటీగా హోదా పెరిగితే జరిగే అభివృద్ధేమిటనే సంశయాలు కూడా కలుగుతున్నాయి. తెలంగాణా మున్సిపల్ చట్టం-2019 ( 11ఆఫ్2019) లోని 52 వ ఛాప్టర్‌లో వీటి విధులను స్పష్టంగా చెప్పారు. దాని ప్రకారం..,ప్రధానంగా విద్యాలయాల ఏర్పాటు, ఆరోగ్యం, పారిశుధ్యం మీద ఎక్కువ దృష్టి పెడతారు. ఇందుకోసం ప్రత్యేక నిధులను వెచ్చిస్తారు. పారిశ్రామిక వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి సక్రమ పారుదల ( పట్టణం మొత్తాన్నీ యూనిట్‌గా), ప్రజలకు మంచినీటి సరఫరా, వ్యాధుల నివారణ, చికిత్సలకు పెద్దపీట, వ్యాక్సినేషన్, చెరువులు-కుంటల వాటర్ బాడీస్ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ, మార్కెట్‌ల అభివృద్ధి, పార్కింగ్-ఇతర ట్రాఫిక్ సమస్యల క్రమబద్ధీకరణ, భవనాల-భూముల సర్వేలు, టోపోమ్యాప్‌ల తయారి, అక్రమ భవన నిర్మాణాల రెగ్యులైజేషన్, రహదారుల, కల్వర్టుల నిర్మాణం, వాటి నిర్వహణ, ఇలా దాదాపు 100కి పైగా విధులను పొందుపరిచారు. ముఖ్యంగా మున్సిపాలిటీ అయితే కనుక ఈ పరిధిలోని స్తిరాస్తుల విలువ ఇతోధికంగా పెరుగుతుంది. ఇందాక చెప్పినట్లు పన్నులు పెరగడం నిజమే అయినా విలువకూడా అదే నిష్పత్తిలో ఉంటుంది కాబట్టి, ప్రజలకు ఈమేరకు ప్రయోజనమే కలుగుతుంది. గ్రామ పంచాయతీలో కూడా దాదాపు ఇవే విధులు ఉన్నప్పటికీ..,మున్సిపాలిటీకి మాత్రం ఆదాయ వనరులు పుష్కలంగా ఉంటాయి. సమస్త ప్రజాహిత కార్యక్రమాల అమలులో పంచాయతీలు తమంతట తాముగా తీసుకోలేని నిర్ణయాలు మున్సిపాలిటీలు చేపడతాయి. ఉదాహరణకు అక్రమ భవన నిర్మాణాలను రెగ్యులర్ చేసే విషయంలో పంచాయతీకన్నా వేగంగా పనులు జరుగుతాయి. ఇలా ప్రతీ అంశంలోనూ అభివృద్ధిలో వేగం కనిపిస్తుంది. పట్టణం మొత్తాన్నీ ఒక యూనిట్‌గా పరిగణించి డ్రెయిన్స్ నిర్మాణం చేయడం వల్ల సమగ్ర మురుగునీటి నియంత్రణ సాధ్యపడుతుంది. ప్రధానంగా చూస్తే చెరువుల కుంటల, అంచు నుంచి 9 మీటర్ల నిడివి దాటిన తరువాత మాత్రమే ఏదేని భవన నిర్మాణాలు చేయాలి. ఈ పరిధి దాటిన తరువాత కూడా ఇరిగేషన్ వారి ఎన్ఓసి అనివార్యమని నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు, మున్సిపాలిటీలో విధిగా అమలవుతాయి. పంచాయతీల్లో అమలు కావని కాదుకానీ, కొన్ని మొహమాటాలు తప్పవు. ఇప్పుడలా కాదు ఏ మొహమాటమూ ఉండదు. కమీషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఇవన్నీ ఉంటాయి కాబట్టి, సాధ్యమైనంతవరకూ అక్రమాలకు సావకాశం చాలా తక్కువ ఉంటుంది. మున్సిపాలిటీ అప్‌గ్రేడేషన్ కోసం విధివిధానాల రూపకల్పన కోసం గురువారం నాడు అశ్వారావుపేట సర్పంచ్ అట్టం రమ్య, ఉపసర్పంచ్ రేమళ్ళ కేదార్‌నాథ్‌ల నేతృత్వంలో తీర్మానం కూడా చేశారు.

**తొలి ఛైర్మెన్‌గా జూపల్లి ఉండాలి : అధికార పార్టీ శ్రేణుల వాంఛ**

ఇదిలా ఉండగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గడచిన మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కింగ్ మేకర్‌గా పేరొందిన "జూపల్లి.రమేష్" ని అశ్వారావుపేట మున్సిపాలిటీకి తొలి ఛైర్మెన్‌గా చూడాలంటూ, అప్పుడే కార్యకర్తలంతా ముచ్చటపడుతున్నారు. ఎంఎల్ఏ ఎన్నిక దగ్గర్నుంచీ, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్‌ల ఎంపికల వరకూ ఇన్నాళ్ళూ తన కష్టాన్ని అందించారని, కానీ ఇప్పుడు మాత్రం ఖచ్చితంగా రమేష్ ఎంపికకోసం శ్రమించాలంటూ శ్రేణులంతా అంటున్నాయి.



## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భద్రాచల ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారని, ఈ సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు బిఎస్ఆర్ గార్డెన్ భద్రాచలం నందు భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఎస్పీ భద్రాచలం రోహిత్ రాజ్ ఐపీఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని దేశ భక్తి చాటాలని పిలుపునిచ్చారు.

## తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయాలి



**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**చంద్రుగొండ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:**

మండలంలో తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని, విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. జాతీయ రహదారి పక్కనే పాఠశాల ఉండటంతో విద్యార్థులను పంపించాలంటే గ్రామస్తులు భయపడుతున్నారని, గతంలో ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని సర్పంచ్ లక్ష్మీపతి కలెక్టర్‌కు తెలిపారు. దీంతో కలెక్టర్ విద్యార్థుల కోసం ప్రత్యామ్నాయంగా వంతెన (ఫ్లైవ్ ఓవర్ బ్రిడ్జి) ఏరాప్రటు చేయిస్తానన్నారు. అనంతరం పాఠశాలలోజరుగుతున్న మన ఊరు - మనబడి కార్యక్రమం పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చేయించాలన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలు చేపించాలన్నారు. అనంతరం చంద్రుగొండ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. వైద్యాధికారి సెలవు పెట్టి వెళ్లారని సిబ్బంది చెప్పడంతో డీఎంహెచ్‌వో దయానందస్వామికి ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్, సెక్టోరియల్ అధికారి నాగరాజశేఖర్, పంచాయతీ రాజ్ డీఈ సత్యనారాయణ, ఏఈ శ్రీనివాసరావు, చంద్రుగొండ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, ఏడుకొండలు, శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:**



ఉన్నత విద్యను అభ్యసిస్తున్న జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ కోసం ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని 252 ఎంపిక చేయబడిన విద్యాసంస్థలు ఎన్ఎంఎంఎస్ కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. స్కాలర్‌షిప్.జీవోవి.ఇన్ అనే వైబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

**- డీఐఈవో వి.సులోచనారాణి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20ః**



విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతశిఖరాలు అధిరోహించాలని డీఐఈవో వి.సులోచనారాణి అన్నారు. ఆమె గురువారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రెషర్స్‌డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని, ఈ సంవత్సరం ఇంటర్‌లో వందశాతం సిలబస్ ఉంటుందని, ఎంసెట్, నీట్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేఎస్.రామారావు, జిల్లా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్, సెక్రెటరీ శేషుబాబు, జీజేఎల్‌ఏ అధ్యక్షులు జాస్తి రమేష్, ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ హుస్సేన్, మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ పాఠశాల హెచ్ఎం పటేల్ లక్ష్మీనారాయణ, ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ, అద్యాపకులు పద్మావతి, బాబూరావు, సురేష్, కౌసర్, గీత, బ్రహ్మయ్య, కిరణ్‌కుమార్, యుగంధర్, కిరణ్, వెంకటలక్ష్మీ, కన్నారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ అధికారులు, సిబ్బందికి కలెక్టర్‌చే సన్మానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఇటీవల జాతీయ స్థాయిలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు స్వచ్ఛభారత్ అవార్డు లభించింది. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ కేంద్ర ప్రభుత్వం నుండి అవార్డును సైతం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు స్వచ్ఛభారత్ అవార్డు రావడానికి కృషి చేసిన పలువురు అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అనుదీప్ కొత్తగూడెంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో సన్మానించారు. అందులో భాగంగా దుమ్ముగూడెం మండలానికి చెందిన ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, ఈజీఎస్ ఏపీవో సుకన్య, ఈజీఎస్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. మండల ప్రజాపరిషత్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛభారత్ అవార్డు రావడానికి చేసిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌కు దుమ్ముగూడెం ఎంపీడీవో, ఎంపీవో ఒక మెమొంటోను అందించారు.